ప్రజాశక్తి

బుధవారం 30 అక్టోబర్ 2024 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

ఫారెస్టు అధికారుల

వేధింపులు తాళలేక..

- బ్లేడుతో గొంతు కోసుకున్న గిరిజనుడు
- ఒంగోలు జిజిహెచ్‌కు తరలింపు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఫారెస్టు అధికారుల వేధింపులు తాళలేక ఒక గిరిజనుడు అధికారుల ముందే బ్లేడుతో గొంతు కోసుకొని ఆత్మహత్యకు యత్నించిన ఘటన మంగళవారం యర్రగొండపాలెం పట్టణంలోని గంజివారిపల్లి అటవీ శాఖ కార్యాలయంలో చోటుచేసుకుంది. బాధితుల వివరాల ప్రకారం.. ఇటీవల పెద్దదోర్నాలలో పంగోలియన్ (అలుగు) నల్లమల అటవీ ప్రాంతం నుంచి పట్టుకొని వచ్చి విక్రయించేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అటవీ అధికారులకు అందిన సమాచారం మేరకు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఆ సమయంలో నిందితులతో ఒకరిగా భావిస్తున్న భూమని పెద్దులు దొరకలేదు. తర్వాత యర్రగొండపాలెం మండలంలోని వెంకటాద్రిపాలెం గిరిజన గూడేనికి చెందిన పెద్దులుని పట్టుకొని విచారణ నిమిత్తం యర్రగొండపాలెం పట్టణంలోని గంజివారిపల్లి అటవీ శాఖ కార్యాలయానికి తీసుకొచ్చారు. గత నాలుగు రోజులుగా ఈ విచారణ సాగుతోంది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన భూమని పెద్దులు అధికారుల ముందే బ్లేడ్‌తో గొంతు కొసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతడిని మొదటగా మార్కాపురం జిల్లా వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స నిమిత్తం ఒంగోలు జిజిహెచ్‌కు తరలించారు. అభంశుభం తెలియని పెద్దులును అన్యాయంగా కేసులో ఇరికించి ఇబ్బంది పెట్టారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. పెద్దులు ఆత్మహత్య యత్నించడంతో వారంతా ఆందోళన చెందుతున్నారు.

మరో రెండేళ్లలో 'వెలిగొండ' పూర్తి

- నిర్వాసితులనూ ఆదుకుంటాం..
- సిఎం చంద్రబాబుతో మాట్లాడి ప్రాజెక్టు పనుల షెడ్యూల్ ప్రకటిస్తాం..
- 'జగన్' పాలనలో వెలిగొండ నిర్వీర్యం
- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

వెలిగొండ టన్నెల్‌ను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల, మార్కాపురం

వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి వచ్చే నవంబర్‌లో పనుల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును మరో రెండేళ్లలో పూర్తి చేసే బాధ్యత తమదేనని చెప్పారు. నిర్వాసితులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. మంగళవారం రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా శ్రీబాలవీరంజనేయ స్వామి, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, పలువురు ఎమ్మెల్యేలు, వివిధ కార్పొరేషన్ చైర్మన్‌లతో కలసి వెలిగొండ ప్రాజెక్టును సందర్శించారు. సొరంగ మార్గాలను, నల్లమల సాగర్‌లోకి నీటిని సరఫరా చేసే కాలువను పరిశీలించారు. మోటార్ సైకిళ్లపై ప్రయాణించిన వారంతా దెబ్బతిన్న కాలువతో పాటు మిగిలిపోయిన పనులను క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నారు.

అనంతరం మార్కాపురం సబ్‌కలెక్టర్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు పశ్చిమ ప్రకాశం జీవనాడి అని పేర్కొన్నారు. ఇంతటి ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టును వైఎస్ జగన్ పాలనలో నిర్వీర్యం చేశారని ఆరోపించారు. వెలిగొండకు శంకుస్థాపన చేసింది కూడా ప్రస్తుత సిఎం నారా చంద్రబాబునాయుడు అని గుర్తు చేశారు. వెలిగొండపై ఆయన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో తామంతా వెలిగొండ పర్యటనకు రావడం జరిగిందని చెప్పుకొచ్చారు. టిడిపి కూటమి ప్రభుత్వంలో తొలి ప్రాధాన్యత ప్రాజెక్టులో పోలవరం తరువాత వెలిగొండ ప్రాజెక్ట్ అని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి ఫేజ్-1లో హెడ్ రెగ్యులేటర్ పనులు, రెండు టన్నెల్స్, ఫీడర్ కెనాల్, లైనింగ్ వంటి నిలిచిపోయిన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని చెప్పారు. ప్రకాశం జిల్లా ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించేలా షెడ్యూల్‌ను ఖరారు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశించారని ▶ 2లో

మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు

ఫోన్ కొట్టు..సీసా పట్టు.!

- గ్రామాలలో మద్యం డోర్‌డెలివరీ..
- ఏజెంట్ల ద్వారా ఇంటి వద్దకే సరఫరా

ప్రజాశక్తి-భట్టిప్రోలు

బెల్టుషాపులు నిర్వహిస్తే కఠినచర్యలు తీసుకుంటామని సిఎం చంద్రబాబునాయుడు దగ్గర నుంచి జిల్లా పోలీసు అధికారుల వరకు హెచ్చరిస్తున్నా.. మద్యం షాపుల నిర్వాహకులు 'తగ్గేదేలే..' అంటున్నారు. మరో అడుగు ముందుకేసి.. ఏకంగా గ్రామాల్లో మద్యం డోర్ డెలివరీకి సిద్ధమయ్యారు. ఏజెంట్ల ద్వారా ఇంటి వద్దకే మద్యం అందిస్తున్నారు.

ఇటీవల లాటరీ పద్ధతి ద్వారా ప్రభుత్వం మద్యం దుకాణాలను కేటాయించింది. ఈ కేటాయింపులో భట్టిప్రోలు మండలానికి ఐదు దుకాణాలు మంజూరు చేశారు. నిర్వాహకులు వాటిని ఏర్పాటు చేశారు. లైసెన్స్ ద్వారా ఏర్పాటుచేసిన ఈ ఐదు దుకాణాలు తప్ప ఎక్కడా బెల్ట్ షాపులు నిర్వహించరాదని పోలీసు, ఎక్సైజ్ అధికారులు కూడా హెచ్చరించారు. వీటిని బేఖాతరు చేస్తూ మద్యం షాపు నిర్వాహకులైన స్థానిక అధికార పార్టీ నాయకులు మద్యాన్ని విచ్చలవిడి చేస్తూ డోర్ డెలివరీకి సిద్ధపడ్డారు. ఇప్పటికే ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా భట్టిప్రోలు బస్టాండ్ సెంటర్లో మద్యం దుకాణం నిర్వహించడంతో అటు ప్రయాణికులు, ఇటు విద్యార్థులు, సమీప దేవాలయానికి వచ్చే భక్తులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఇలాంటి తరుణంలో మద్యం దుకాణదారులు ఎలాంటి వ్యతిరేకతలనూ పట్టించుకోకపోగా భట్టిప్రోలు, ఐలవరం తదితర గ్రామాల్లో సొంత ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని మద్యాన్ని మందుబాబుల వద్దకు చేరుస్తున్నారు. ఏజెంట్ల ఫోన్ నెంబర్లను ఆయా మందుబాబుల ద్వారా విస్తృతపరిచి 'ఫోన్ కొట్టు- సీసా పట్టు' అనే రీతిలో విచ్చలవిడిగా గ్రామాలలో మద్యం ఇంటికి వెళ్లి మరీ అందిస్తున్నారు. దీని వల్ల గ్రామాలలో మహిళలు తీవ్ర అసహనానికి గురవుతున్నారు. గత ప్రభుత్వం కంటే ఈ ప్రభుత్వంలో మద్యం మరింత విరివిగా దొరుకుతుండటంతో పేద కుటుంబాలు చిన్నాభిన్నమయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.

మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

'బెల్టు' తీస్తాం..

ఎస్‌పి దామోదర్ 5లో ▲

ఆహ్వానం

మా తృతీయ కుమారుడు
అభిలాష్ ఆనంద్ M.Tech కు
లోచన M.Tech తో
ది:26-10-2024న వివాహం జరిగిన
సందర్భంగా నేడు ది:30-10-2024
బుధవారం సాయంత్రం గం.7.00లకు
యద్దనపూడి మండలం
అనంతవరం గ్రామ కల్యాణ మండపం నందు
రిసెప్షన్ ఏర్పాటు చేస్తున్నాము.
కనుక బంధు మిత్రులు శ్రేయోభిలాషులు
హాజరై వధూవరులను దీవించి మా ఆతిథ్యం
స్వీకరించవలసినదిగా కోరుచున్నాము.

ఇట్లు
రామలు,విజయమ్మ
అన్నా వదినలు :
రాజా ఆనంద్, జాహ్నవి,
లలిత్ ఆనంద్, ప్రియాంక,
కూతుర్లు : అన్విత ఆనంద్,
జెనీష ధ్రువీ ఆనంద్
అనంతవరం గ్రామం,
యద్దనపూడి మండలం,
బాపట్ల జిల్లా

ప్రభుత్వ భూమి కబ్జా

చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహశీల్దారుకు పడమర వీరాయపాలెం గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి-కురిచేడు

ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని మండలంలోని పడమర వీరాయపాలెం గ్రామస్తులు కురిచేడు డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేశారు. వివరాలలోకి వెళితే.. కురిచేడు మండలం, పడమర వీరాయపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నెం.8లో 527.50 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందని, ఈ ప్రభుత్వ భూమిని 1988లో అసైన్‌మెంట్ కమిటీ ద్వారా అప్పటి ప్రభుత్వం ఎస్‌సి., బి.సి.లకు పట్టాలు మంజూరు చేశారు. ఈ భూమిని కన్వర్షన్, సబ్‌డివిజన్ చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని అప్పటి రెవెన్యూ అధికారులను రైతులు కోరగా అధికారులు మాత్రం ఈ భూమి మొత్తం వివాదంలో ఉన్నదని సమాధానమిచ్చారు. రెవెన్యూ వాళ్లు తమదని, ఫారెస్టు వారు తమదని అనడంతో ఆ పాసుపుస్తకాల విషయం అంతటితో ఆగిపోయింది. ఇదే అదును గా కొంతమంది ఆక్రమణదారులు దాదాపు 280 ఎకరాల వరకు ఆక్రమించి గుంటూరు, వినుకొండ ప్రాంతాలకు చెందిన వారికి అమ్మకాలు సాగించారు. ఒక వ్యక్తి ఏకంగా 100 ఎకరాలకు పైగా కంచె ఏర్పాటు చేసి అందులో విద్యుత్, సౌర విద్యుత్ ఏర్పాటు చేసి దర్జాగా ప్రభుత్వ భూమిని అనుభవి

డిటికి అర్జీ ఇస్తున్న గ్రామస్తులు

స్తున్నాడు. ఇదే అదనుగా సోమవారం సర్వే నెంబర్. 8లో గల 527.50 ఎకరాల భూమి మొత్తం మునీశ్వర ట్రస్టు గోశాలకు చెందినట్లు 764/2008లో రిజిస్టర్ చేసి అక్కడ గోశాల ఉందని, అధికారులను తప్పు దారి పట్టించి గుంటూరు జిల్లా, నూజెండ్ల మండలానికి చెందిన వ్యక్తి కురిచేడులో నివాసం ఉంటూ ఆ భూమిలో దాదాపు 80 ఎకరా లకు పైగా సాగు చేస్తూ ఆ భూమిని అమ్మే ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ నెల 28వ తేదీ సోమవారం కొంతమంది సాధు వులను తీసుకొచ్చి కురిచేడు తహశీల్దారుని కలిసి ఈ భూమి మొత్తం మునీశ్వర ట్రస్టు గోశాలకు సంబంధం చిందని, ఈ భూమిని ఎవరైనా తెలియ కుండా ఆ భూమిని సాగు చేసినా, ఆక్రమించినా వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుం టామని తహశీల్దారుకు తెలియ జేశారు. ప్రభుత్వ భూమిని మునీశ్వర ట్రస్టు గోశాలకు సంబంధించిన భూమిగా చూపించి భూములు అమ్మడానికి ప్రయత్నం చేస్తున్న వ్యక్తిపై తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం కాకుం డా చూడాలని కోరుతూ మంగళ వారం స్థానిక డిప్యూటీ తహశీ ల్దారు బోయపాటి రామానాయు డును కలిసి ఆ గ్రామస్తులు వినతిపత్రాన్ని అందచేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో పడమర వీరాయపాలెం మాజీ సర్పంచ్ రావిపాటి శ్రీను, మాజీ ఎంపిటిసి గోవిందు, పూట్ల వెంకటేశ్వర్లు, కాశినేని లక్ష్మీ నరసయ్య, పులుగుజ్జు కోటేశ్, జెల్లి దేవయ్య, పొట్టిపోగు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మరో రెండేళ్లలో 'వెలిగొండ' పూర్తి

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి తెలిపారు. అందులో భాగంగానే ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయితే 4.5 లక్షల ఎకరాలకు సాగునీరు, 25 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. 1996 సంవత్సరంలో చంద్రబాబు శంకుస్థాపన చేయడం జరిగిందని చెప్పారు. 2014-19లో గత టిడిపి పాలనలో వెలిగొండ ప్రాజెక్టుకు రూ. 1,373 కోట్లు కేటాయించి, రూ.1,319 కోట్ల వ్యయంతో 96 శాతం ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. 2019-24 మధ్య కాలంలో గత ప్రభుత్వం రూ.3 వేల కోట్ల నిధులు కేటాయించి కేవలం రూ.170 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు తెలిపారు. గత 5 సంవత్సరాల కాలంలో ప్రాజెక్ట నిర్మాణానికి సంబంధించి ఎలాంటి పనులు చేపట్టకనే పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయన్నారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కాకుండానే 2024 మార్చి 6న అప్పటి ముఖ్యమంత్రి జగన్ జాతికి అంకితం చేయడం జరిగిందని ఎద్దేవా చేశారు. హెడ్ వర్క్స్ సంబంధించిన వాల్ పనులు ఇంకా పూర్తి కాలేదని, రెండవ టన్నెల్‌లో తవ్విన 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని మొదటి టన్నెల్ పడేయడం జరిగిందని, దాన్ని తొలగించాల్సి వుందని మంత్రి వివరించారు. ఆ మట్టి తొలగించేందుకు ఆరు నెలల సమయం పడుతుందన్నారు. గత ప్రభుత్వం హయాంలో 11 కిలో మీటర్ల లైనింగ్ పనులు 11 సంవత్సరాలు పట్టిందని, ఇంకా 6.8 కి.మీ లైనింగ్ పనులు చేపట్టాల్సి వుందని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేలా షెడ్యూల్‌ను తయారు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. వెలిగొండ ప్రాజెక్టుకు సంబంధించి పూర్తి స్థాయిలో నిర్మాణ పనులు పూర్తి కాకపోయినా, నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద రూ.880 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, ఒక రూపాయి కూడా ఇవ్వకుండా, ఎన్నికల ముందు ఈ ప్రాంత ప్రజలను మభ్యపెట్టేందుకు జగన్ జాతికి అంకితం చేశారన్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి 11 గ్రామాలు ముంపునకు గురవుతున్నాయని, ఈ గ్రామాలకు సంబంధించి 7 పునరావాస కాలనీలను ఏర్పాటు చేయగా.. 5 కాలనీల్లో మౌలిక వసతులు 2014-19 మధ్య కాలంలో కల్పించడం జరిగిందని, గత ఐదు సంవత్సరాలుగా పునరావాస కాలనీల్లో ఎలాంటి పనులు చేపట్టలేదని మంత్రి నిమ్మల వివరించారు. రెండు టన్నెల్స్ నుండి 11,500 క్యూసెక్కుల నీరు తరలించాల్సి ఉండగా, కనీసం 10 క్యూసెక్కుల నీరు కూడా తీసుకెళ్లలేని పరిస్థితి ఉందన్నారు. 53 టిఎంసిల సామర్థ్యం ఉన్న నల్లమలసాగర్‌లో కనీసం అర టిఎంసి నీరు కూడా నిల్వ చేయలేని పరిస్థితి ఉందని వివరించారు. ఫీడర్ కెనాల్ పరిస్థితి అధ్వాన స్థితిలో వున్నాయని, వీటిని పూర్తిస్థాయిలో పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రాజెక్ట్ నిర్వహణకు సంబంధించి ప్రతి సంవత్సరం సుమారు రూ.980 కోట్లు కేటాయించాల్సి ఉండగా, గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలకు కలిపి కేవలం రూ. 225 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు చెప్పారు.

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం ప్రాజెక్టుల నిర్మాణంపై అలసత్వం వహించిందని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ప్రాజెక్ట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోవడం, పులిచింతల, గుండ్లకమ్మ ప్రాజెక్టుల గేట్లు కొట్టుకుపోవడం జరిగిందని చెప్పారు. రాబోవు రోజుల్లో వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయడంతో పాటు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించి, ఈ ప్రాంత ప్రజలకు సాగునీరు, తాగునీరు అందించడం జరుగుతుంది మంత్రి రవికుమార్ తెలిపారు.

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటామన్నారు. ప్రకాశం జిల్లాకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యంతో వెలిగొండ ప్రాజెక్ట్ నిర్మాణానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చినట్లు చెప్పారు. త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. విలేకరుల సమావేశంలో కలెక్టర్ తమీమ్‌అన్సారియా, ఒంగోలు, మార్కాపురం, ఎస్ఎన్ పాడు, కనిగిరి, గిద్దలూరు, కందుకూరు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్‌రావు, కందుల నారాయణరెడ్డి, బి.ఎన్.విజయకుమార్, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరు నాగేశ్వరరావు, ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్, దర్శి, యర్రగొండపాలెం నియోజకవర్గాల ఇన్‌చార్జిలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, గూడూరి ఎరిక్షన్‌బాబు, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్, జలవనరుల శాఖ సిఇ శ్యాంప్రసాద్, ఎస్ఇ అబూతలీం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత సైకిళ్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో సైకిళ్ల పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

గవర్నమెంట్ స్కూల్లో చదివే ఐదుగురు పేద విద్యార్థినులకు రోటరీ క్లబ్ ఆఫ్ దర్శి ఆధ్వర్యంలో రూ.35 వేల విలువగల ఐదు సైకిళ్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిటి వెంకటేశ్వర్లు విద్యార్థినులకు పంపిణీ చేశారు. సైకిల్ తీసుకున్న విద్యార్థినులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. రోటరీకి ధన్యవాదాలు చెప్పారు. ఈ కార్యక్రమానికి రోటరీ ప్రెసిడెంట్ పానుగంటి కోటేశ్వరరావు, సెక్రటరీ బోయెల్ల నాగేశ్వర్‌రెడ్డి, ట్రెజరర్ అంబవరపు నారాయణరెడ్డి, రోటరీ సభ్యులు రెడ్డిమాసు, శ్రీనివాసరావు, పేరిరెడ్డి, డాక్టర్ భవనం కోటిరెడ్డి, రాజారెడ్డి, శివకోటిరెడ్డి, లక్ష్మీనారాయణరెడ్డి, భాస్కర్, అంజిరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సాగర్ కాలువలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-దర్శి

మద్యం మత్తులో ఈత కొట్టేందుకు సాగర్ కాలువలో దిగిన వ్యక్తి మునిగిపోయి గల్లంతయిన సంఘటన దర్శిలో మంగళ వారం చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. దొనకొండ మండలం గట్టుమీద పల్లి గ్రామానికి చెందిన తలమంచి అశోక్ అదే గ్రామానికి చెందిన శివకృష్ణ, వెంకట కృష్ణ అనే స్నేహితులతో కలిసి దర్శి వచ్చాడు. దర్శిలో వెంకటేశ్వర్లు అనే స్నేహితుణ్ణి కూడా కలుపుకొని అందరూ పొదిలి రోడ్‌లోని సాగర్ కాలువ దగ్గరికి మద్యం సేవించడానికి వెళ్లారు. మద్యం సేవిస్తూ అశోక్ ఈత కొట్టడానికి కాలువలో దూకాడు. కాసేపు ఈతకొట్టి పూర్తిగా ఆడక మునిగిపోయి గల్లంతయ్యాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంఘటనా స్థలంలో ఎస్ఐ

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

బాపట్ల జిల్లా, కొల్లూరు మండలం, కొల్లూరు గ్రామ నివాసి కోగంటి చిదంబరరావు తండ్రి వెంకయ్యకు చెందిన ఇంటిస్థలం ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజులు నెంబర్ 2/2005,గుమ్మడి వారి వీధి డోర్ నెంబర్ 14/ 4,కొల్లూరు నుండి తెనాలికి ఆటోలో వెళ్ళుచుండగా పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల ఈక్రింది చిరునామాకు తెలియపరచవలసిందిగా కోరుచున్నాను

ఇట్లు
కోగంటి చిదంబరరావు
తండ్రి వెంకయ్య, కొల్లూరు (గ్రామం, పోస్ట్)
గుమ్మడి వారివీధి డోర్ నెంబర్ 14/4
కొల్లూరు మండలం, బాపట్ల జిల్లా
సెల్ నెంబర్ : 9491405090
7993764076

కోర్టు వారి సమనులు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అద్దంకి
O.S.No : 435/2023

Between :
తెలగోర్ల దేవి మరియు నంబుల వెంకాయమ్మ ..వాది
మరియు
1.యలగాల మందయ్య మరియు ఇతరులు
..... ప్రతివాదులు
2వ ప్రతివాది యలగాల రామాంజనేయులు
తండ్రి యలగాల మందయ్య
3వ ప్రతివాది యలగాల అరుణ శాంతి
తండ్రి యలగాల మందయ్య
4వ ప్రతివాది బాదినేని నారాయణమ్మ
తండ్రి యలగాల మందయ్య
4వ ప్రతివాది తప్ప అందరు పట్టెపురం గ్రామం, సంతమాగులూరు మండలం బాపట్ల జిల్లాకి చెందినవారు.

1 నుండి నలుగురు ప్రతివాదులపై వాదులు అయినటువంటి తెల గోర్ల దేవి మరియు నంబుల వెంకాయమ్మ అను వారు తమ ఆస్తులను పంచుకొనుటకు మహారాజశ్రీ అద్దంకి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో O.S.No:435/2023 దావా వేయగా రెండవ ప్రతివాది తప్ప అందరు కోర్టుకు హాజరైనారు. 2 వ ప్రతివాది అయిన యలగాల రామాంజనేయులు కి అనేక పర్యాయములు దావా సమనులు పంపినను తీసుకోకుండా కాలయాపన చేయుచున్నందున కోర్టు వారు మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా మీకు సమన్లు జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చి యున్నారు. కావున తేది 19-11-2024 ఉదయం గం 10.30 ని.లకు మీరు స్వయముగా గాని, లేక మీ తరఫున న్యాయవాది గారి ద్వారా గాని పై కోర్టు వారు ఎదుట హాజరై మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల తెలియజేయవలెను. లేనియెడల సదరు దావాను నీ పరోక్షమున విచారించి తీర్మానించబడును తెలియజేయడమైనది.

వాయిదా తేది : 19-11-2024
// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
అద్దంకి
28-10-2024
యెటి కోటేశ్వరరావు
వాది తరపు అడ్వకేట్, గుంటూరు
సెల్ : 8639631618

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో అద్దంకి
O.S.No:154/2023

Between:
కట్టె వీర రాఘవయ్య ....వాది
మరియు
కనిగిచర్ల వెంకటప్రసాదరావు @ వరప్రసాదరావు
....ప్రతివాది

To
కనిగిరి వెంకటప్రసాదరావు @ వరప్రసాదరావు
S/o సుబ్బారావు, S.B.I కాలనీ,
Opp బంగ్లా రోడ్డు, అద్దంకి (గ్రామం)
మరియు (మండలం) బాపట్ల జిల్లా.

పై నంబరు దావాలో వాది మీకు ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకోకుండా ఇబ్బంది కలుగ చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా దావా సమన్లు మీకు జారీ అగునట్లుగా పై కోర్టు వారు ఉత్తర్వులు దయచేసినారు. మీకు ఏమైనా అభ్యంతర ములు ఉన్నయెడల తేది 20-11-2024 న ఉదయం గం 10.30 లకు మీరు గానీ, నీ తరుపు వకీలు గానీ పైకోర్టు వారి ఎదుట హాజరై తెలుపు కొనవలసినది. లేని యెడల మీపరోక్షమందు తీర్మానించబడునని తెలుపుకొనేది.

వాయిదా తేది : 20-11-2024
// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు//

అద్దంకి ఇట్లు
తేది : 28-10-2024 **నాదెండ్ల హరిబాబు,**
వాది తరపు న్యాయవాది
సెల్ : 94415 52163

జనరల్ నోటీసు

నా క్లయింట్ అయిన **M/s. వర్ధన హౌసింగ్ ఫైనాన్స్**, నెల్లూరు బ్రాంచి తరపున మేనేజర్ గారు ఇచ్చిన వివరముల మేరకు యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా:- నా క్లయింట్‌కి కస్టమర్ అయిన **గొలమారి ఆదిలక్ష్మి**, భర్త **శివారెడ్డి**, డోర్ నెం.11-75-ఎన్, రాధాటాకీస్ రోడ్డు, మార్కాపురం, ప్రకాశం జిల్లా అను వారు ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని తనఖా వుంచి ఋణ సౌకర్యము పొందుటకు నా క్లయింట్‌ను సంప్రదించినారు. సదరు **ఆదిలక్ష్మి** గారికి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి **గొలమారి చిన్న నాగ వెంకట కళ్యాణ్ కుమార్ రెడ్డి** గారి వద్ద నుండి రిజిష్టర్డు సెటిల్‌మెంటు పత్రం **తేది: 15-02-2024 దాక్యుమెంటు నెం.6904/2024** ద్వారా సంక్రమించినదని, సదరు చిన్న నాగ వెంకట **కళ్యాణ్ కుమార్ రెడ్డి** క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **1. అనిమూలపు శ్యామల, 2. వంగూరి జాన్** గార్ల వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది:23-06-2022 దాక్యుమెంటు నెం.3729/2022** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు శ్యామల క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **1.గుంటక చిన్నమ్మ, 2. గుంటక చెన్నా రెడ్డి** గార్ల వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది: 19-03-2021 దాక్యుమెంటు నెం.569/2021** మరియు వంగూరి జాన్ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని **గుంటక చెన్నమ్మ గుంటక చెన్నా రెడ్డి** గార్ల వద్ద నుండి రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది: 19-03-2021 దాక్యుమెంటు నెం.572/2021** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు చెన్నమ్మ, చెన్నారెడ్డి గార్లకు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తి తమ తండ్రిగారైన **గుంటక కొండయ్య** వురఫ్ **కొండారెడ్డి** గారు ఆయన జీవితకాలంలో సదరు ఆస్తిని రిజిష్టర్డు విక్రయ పత్రం **తేది: 27-12-1956 దాక్యుమెంటు నెం.2319/1956** ద్వారా కొనుగోలు చేసినారని, సదరు **గుంటక కొండయ్య** వురఫ్ **కొండారెడ్డి** తదనంతరం హిందూ వారసత్వరీత్యా సదరు **చెన్నమ్మ, చెన్నా రెడ్డి** గార్లకు సంక్రమించినది చెప్పుచున్నారు. మరియు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎవ్వరికేని ఎటువంటి ఆక్షేపణలు ఉన్నయెడల ఈ పత్రిక ప్రకటన తేది నుండి **7 రోజులలోపల** తెలుపుకోవలసినది. గడువు తదుపరి వచ్చు ఆక్షేపణలు స్వీకరింపబడవు.

ఆస్తిషెడ్యూలు

ప్రకాశం జిల్లా, ఒంగోలు రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం, మార్కాపురం మున్సిపాలిటీ, మార్కాపురం గ్రామం, డోర్ నెం.8-150 దగ్గర, ఎక్స్‌టెన్షన్ ఏరియా, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ప్రాంతం, అందులో మార్కాపురం గ్రామం, సర్వే నెం.590/1, అందులో 478 చదరపు గజాలు, మార్కాపురం మునిసిపాలిటీ, 335.78 చ.గజాలు లేదా 282.05 చ.మీ., ఖాళీ స్థలం సరిహద్దులుగా ఉంది. **తూర్పు:** ఎలుగురి రామ సుబ్బారావు గారి భూమి, **దక్షిణం:** హక్కుదారు యొక్క సైట్, **పడమర** : 30 అడుగులు, వెడల్పు రస్తా, **ఉత్తరం:** ఎలుగురి రామ సుబ్బారావు గారి భూమి. యీ హద్దులలోని తూర్పు-పశ్చిమ 37 అడుగులు. 9 అంగుళాలు ఉత్తరం-దక్షిణం 80 అడుగులు, 335.78 చ.గజాల ఖాళీ స్థలం మరియు దానికి సంబంధించిన అన్ని సౌలభ్యం హక్కులతో సహా.

యస్.వి.విజయలక్ష్మి, ఎం.కాం., బి.ఎల్.,
అడ్వకేట్,డోర్ నెం.20-1-189,మొదటి అంతస్తు,
సరస్వతి సమాజం ప్రక్కన, మూలాపేట,
నెల్లూరు-524003. సెల్: **98660 22728**

ఫీజులు రాక..చదువు సాగక..

- విద్యార్థుల జీవితాల్లో అంధకారం
- బోధనా రుసుం చెల్లించని ప్రభుత్వాలు
- ఉన్నత విద్యకు దూరమవుతున్న వేలాది మంది

- ఏమైనా చదువుకోమనండి అందుకయ్యే ఫీజులను పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుంది.
- అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్న మాటలు..
- మీ పిల్లల భవిష్యత్తుకు అండగా ఉంటా. చదువుకు అయ్యే ఖర్చు నేనే భరిస్తా
- ఎన్నికల సమయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్న మాటలు..

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పరీక్షలు రాయాలంటే ఫీజు కట్టండి. చివరి సంవత్సరం పాసైన వాళ్లకు సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ఫీజులు మొత్తం చెల్లించాల్సిందే.ప్రభుత్వం ఇచ్చే వరకూ చూద్దామంటే కుదరదు అని కళాశాలల యాజమాన్యాలు గత వైసిపి ప్రభుత్వంలో విద్యార్థులను ఇబ్బంది పెట్టాయి. 2023-24 సంవత్సరానికి గాను నాలుగు దఫాలుగా విద్యార్థులకు పెండింగ్ ఫీజు బకాయిలు చెల్లించాల్సి ఉండగా ఒక దఫా మాత్రమే ఫీజు చెల్లించి గత ప్రభుత్వం చేతులెత్తేసింది. ఇంతలో సార్వత్రిక ఎన్నికలు రావడం, వైసిపి ఓడిపోవడం, టిడిపి అధికారంలోకి రావడం జరిగింది. అధికారంలోకి వచ్చి నూతన కూటమి ప్రభుత్వం కూడా విద్యార్థుల పెండింగ్ ఫీజులు చెల్లించకుండా కాలయాపన చేస్తోంది. ఫలితంగా విద్యార్థుల జీవితాల్లో అంధకారం ఏర్పడింది.

జిల్లా వ్యాప్తంగా పెండింగ్ ఫీజులు ఇలా..

జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర కోర్సులు చదువుతున్న 47,423 మంది విద్యార్థులకు 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి నాలుగు దఫాలకు గానూ ఒక దఫా మాత్రమే పెండింగ్ ఫీజును విడుదల చేశారు. మిగతా మూడు దఫాల నిధులు విడుదల కాలేదు. జిల్లాలో రూ. 109 కోట్ల 32 లక్షల 89 వేల 253 పెండింగ్‌లో ఉన్నాయి. 2024-25 విద్యా సంవత్సరానికి గాను మూడు దఫాల గడువు ముగిసినప్పటికీ నేటికీ చెల్లిగవ్వ కూడా విడుదల కాలేదు. గతేడాది పెండింగ్ బిల్లులు ఈ ఏడాది బిల్లులతో కలుపుకుంటే జిల్లాలోని విద్యార్థులకు మొత్తం రూ. 218 కోట్లు నిధులు విడుదల కావాల్సి ఉంది.

కాలేజీ యాజమాన్యాల బెదిరింపు ఇలా..

కొత్త ప్రభుత్వం వచ్చింది. మీకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వస్తుందని ఆశ పడొద్దు. అప్పో సప్పో చేసి తీర్చండి. లేదంటే మీ చదువులకు కచ్చితంగా ఆటంకాలు తప్పవు. ఆ తర్వాత బాధ్యత మాది కాదు. ఇదీ రాష్ట్రంలోని డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా కాలేజీ యాజమాన్యాల బెదిరింపు ధోరణి. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అప్పు చేసి కట్టాల్సి వచ్చింది

షేక్ సమీర్, డిగ్రీ మూడో సంవత్సరం

డిగ్రీ మూడో ఏడాది చదువుతున్నా. ఈ ఏడాది బోధనా రుసుం డబ్బులు ప్రభుత్వం విడుదల చేయలేదు. కళాశాల యాజమాన్యం ఒత్తిడి చేయడంతో ఇంట్లో వాళ్లు అప్పు చేసి మొదటి విడత పీజు రూ.8,750 కట్టారు.

ఒక్క విడత డబ్బులూ చెల్లించలేదు

దూదేకుల నాసర్‌వలి, డిగ్రీ మూడో సంవత్సరం

డిగ్రీ మూడో సంవత్సరం చదువుతున్నా. ప్రభుత్వం ఏటా ప్రతి విద్యార్థికి ఫీజు తిరిగి చెల్లింపు (బోధనా రుసుం) పేరిట రూ.35 వేలు ఉచితంగా అందిస్తోంది. మొత్తం నాలుగు విడతల్లో సొమ్ము విడుదల చేస్తారు. అవి తిరిగి కళాశాలకు చెల్లిస్తాం.

ఫీజుల విషయంలో గందరగోళానికి తెరదించాలి

చింతగుంట్ల వినోద్, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి

కూటమి ప్రభుత్వం ఏర్పడినతర్వాత ఫీజు రీయింబర్స్ మెంట్ ఒక్క దఫా కూడా విడుదల చేయలేదు. డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర సెమిస్టర్ పరీక్షలు నిర్వహించే తేదీలు కూడా ప్రకటించారు. పరీక్షలకు ముందుగానే ఫీజు బకాయిలు చెల్లించాలని కళాశాలల యాజమానులు విద్యార్థులపై ఒత్తిడి చేస్తున్నారు. ఒకవైపు పరీక్షల ఒత్తిడి, మరోవైపు ఫీజుల ఒత్తిడితో విద్యార్థులు సతమతమవుతున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు ఫీజుల భారం లేకుండా చూడాలి.

శ్రీశైల మల్లన్న దర్శనంలో మంత్రి, ఎమ్మెల్యేలు

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి, ఎమ్మెల్యేలు

ప్రజాశక్తి - గిద్దలూరు

శ్రీశైల క్షేత్రంలో వెలసియున్న శ్రీ మల్లికార్జున స్వామిని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితులు వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు వెంకట రామిరెడ్డి తదితరులు పాల్గొడన్నారు.

ఉత్తమ పోలీసులకు సన్మానం

ప్రజాశక్తి- కొత్తపట్నం

ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన పోలీసు సిబ్బందిని మంగళవారం ఘనంగా సన్మానించారు. భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ నేతాజీ, అంబేద్కర్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో సన్మానించారు. హెడ్ కానిస్టేబుల్ తురిమెళ్ళ సుకన్య, కానిస్టేబుల్ కొక్కిలిగడ్డ పాండు రంగారావు, మెరైన్ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్, కోడూరి లక్ష్మణ్, కానిస్టేబుల్ పులుగు రామిరెడ్డి, దండుప్రోలు వెంకట కృష్ణ, సచివాలయం-1 మహిళా కానిస్టేబుల్ చింతల చెరువు లక్ష్మీ ప్రతీకను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు సాయి కిషోర్ , స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా ట్రైనింగ్ కమిషనర్ కొనిజేటి వెంకట శేషారావు, జిల్లా ట్రెజరర్ పర్రె వెంకట్రావు,గైడ్స్ కెప్టెన్ పద్మశ్రీ , ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

టపాసులు కాల్చేవారు జాగ్రత్తలు పాటించాలి

అగ్నిమాపక కేంద్రం అధికారి ఆర్. రామకృష్ణ

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

దీపావళి పండుగ సందర్భంగా టపాసులు కాల్చే వారు తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చుని అగ్నిమాపకం కేంద్రం అధికారి ఆర్. రామకృష్ణ తెలిపారు. టపాసులు కాల్చే సమయంలో కాటన్ దస్తులను ధరించాలన్నారు. కళ్లకు అద్దాలు పెట్టుకోవాలని తెలిపారు. టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకొనే వారు తప్పనిసరిగా అగ్నిమాపకశాఖ నుంచి అనుమతులు పొందాలన్నారు. మార్కాపురం పట్టణంలో ఇప్పటి వరకూ 24 టపాసుల విక్రయ దుకాణాలకు అధికారులు తాత్కాలిక అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. దుఖదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దుకాణాలు పక్కపక్కనే అయితే మూడు మీటర్లు, ఎదురెదురుగా అయితే 15 మీటర్ల దూరం ఉండేలా చూడాలన్నారు. ప్రతి షాపు వద్ద 200 లీటర్ల సామ్యర్థం కలిగిన నీటి డ్రమ్ములు ఉంచుకోవాలన్నారు. ఫైర్‌డ్రై కెమికల్ పౌడర్ కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. దుకాణాల పరిసర ప్రాంతాల వ్యర్థాలు ఉండకూడదని పేర్కొన్నారు. దుకాణాల వద్ద పొగ తాగడం, బాణసంచి కాల్చడం చేయరాదన్నారు. బోర్డులు ఆంగ్లం, తెలుగులో ఏర్పాటు చేయాలన్నారు. 18 ఏళ్లు నిండని చిన్నారులను దుకాణంలో పనికి పెట్టరాదన్నారు. తాత్కాలిక అనుమతులు పొందిన షాపులను ఆయా తేదీల్లోనే నిర్వహించుకోవాలన్నారు. హైదరాబాదులో జరిగిన ప్రమాద ఘటనను దష్టిలో ఉంచుకొని ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది నిఘా ఉంటుందని, నిబంధనలకు లోబడి వ్యాపారం చేసుకోవాలన్నారు.

ఎరువుల ధరలు నియంత్రించాలని వినతి

ప్రజాశక్తి-కొమరోలు

వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

ఎరువుల దుకాణాల యాజమానులు రైతులను దోపీడీ చేస్తున్నట్లు ఎపి రైతు సంఘం మండల కన్వీనర్ రామకృష్ణ తెలిపారు. అధిక ధరలను అరికట్టాలని కోరుతూ మండల పరిధిలోని నల్లగుంట గ్రామ సచివాలయంలో పంచాయతీ సెక్రటరీకి మంగళవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలతో రైతులు శనగ పంటను సాగు చేస్తున్నట్లు తెలిపారు. దీంతో యూరియా, అమోనియా డిమాండ్‌గా ఉందన్నారు. ఇదే అదునుగా భావించిన ఎరువుల దుకాణ యాజమానులు అధిక ధరలకు వాటిని విక్రయిస్తున్నట్లు తెలిపారు. యూరియా ధర బస్తా ఎంఆర్‌పి రూ. 266.50 పైసలు కాగా రూ.350 విక్రయిస్తున్నట్లు తెలిపారు. . దుకాణాల్లో ఎరువుల ధరలు, స్టాక్ నిల్వలకు సంబధించిన పట్టికలు ఏర్పాటు చేయలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని అధిక ధరలను నియంత్రించాలని కోరారు. ఎరువులు ఎంఆర్‌పి ధరలకే విక్రయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

బైకును కారు ఢీకొన్న ఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన నాగులుప్పలపాడు బిస్మిల్లా రెస్టారెంట్ ఎదుట మంగళవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని అమ్మనబ్రోలు గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు ద్విచక్రవాహనంపై ఒంగోలు వెళ్తున్నారు. ఘటనా స్థలం వద్దకు వచ్చే సరికి బైకును ఒక్కసారి ప్రక్కకు తిప్పారు. అదే సమయంలో వారి వెనుకే వస్తున కారు ఢీకొంది. దీంతో బైకు ఉన్న యువకులు క్రింద పడిపోయారు. వారిలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఇద్దరు స్వల్పంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలు తరలించారు.

ఇంజినీరింగ్ విద్యార్థిని అదృశ్యం

ప్రజాశక్తి- శింగరాయకొండ

ఇంజినీరింగ్ విద్యార్థిని అదశ్యంపై శింగరాయకొండ పోలీసు స్టేషన్‌లో మంగవారం రాత్రి కేసు నమోదు చేశారు. అందిన వివరాల ప్రకారం... తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు అలేఖ్య అనే విద్యార్థిని శింగరాయకొండలోని మలినేని సుశీలమ్మ మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. ఇక్కడే హాస్టల్‌లో ఉంటుంది. మంగళవారం ఉదయం 8 గంటల తర్వాత ఎవరికీ చెప్పకుండా ఎటో వెళ్లిపోయింది. సమాచారం అందుకున్న విద్యార్థిని తల్లిదండ్రులు ఆమె ఆచూకీ కోసం గాలించారు. అయినప్పటీ ఆచూకీ లభ్యం కాలేదు. దీంతో పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ బి. మహేంద్ర కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

జూదరులు అరెస్టు

ప్రజాశక్తి- పొన్నలూరు

మండల పరిధిలోని చెన్నిపాడు గ్రామంలో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు ఎస్ఐ అనూక్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు జూదరులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.37,610 నగదును స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా మండల పరిధిలోని ముప్పాళ్ళ పేకాట శిబిరంపై దాడులు నిర్వహించారు. ఐదుగురు జూదరులను అదుపుతోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2,220 రూపాయల నగదును స్వాధీనం చేసు కున్నారు. ఈ దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి- గిద్దలూరు రూరల్

మండల పరిధిలోని అంబవరం గ్రామంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి వ్యక్తిని పోలీసులు మంగళవారం అదుపులో తీసుకున్నారు. అతని వద్ద నుంచి 24 మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గిద్దలూరు సిఐ సురేష్ తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌లో సిఐ తనిఖీ

ప్రజాశక్తి- రాచర్ల

రాచర్ల పోలీసు స్టేషన్ గిద్దలూరు రూరల్ సిఐ జె. రామకోటయ్య మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పెండింగ్ కేసుల విచారణను త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. గంజాయి ,పేకాట, గుట్కాలపై పోలీసు సిబ్బంది ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. గ్రామాల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. చోరీలు జరగకుండా రాత్రిపూట పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సైబర్ నేరాల నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ కోటేశ్వరరావు, పోలీసు సిబ్బది పాల్గొన్నారు.

జమ్ములపాలెంలో ఫాగింగ్

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని జమ్ములపాలెం గ్రామంలో సచివాలయ సెక్రటరీ డి. వెంకటరావు ఆధ్వర్యంలో దోమల నివారణకు మంగళవారం రాత్రి ఫాగింగ్ చేపట్టారు. గ్రామంలోని అన్ని వీధుల్లో పంచాయతీ కార్మికులు ఫారింగ్ చేపట్టారు.

చి'వరి'కి నీరు చేరేదెలా..?

- నాచు, గడ్డితో అధ్వానంగా సంతమాగులూరు మేజర్ కాలువ
- చివరి రైతులకు అందని సాగునీరు

ప్రజాశక్తి- సంతమాగులూరు

మండలంలోని సంతమాగులూరు సబ్ డివిజన్ పరిధిలోని సంతమాగులూరు మేజర్ కాలువ అధ్వానంగా మారింది. నాచు, గడ్డి పెరిగిపోయి నీరు ప్రవహించడం గగనంగా మారింది. దీంతో కాలువ చివర వరి సాగు చేసిన రైతులకు సాగునీరు అందక ఆందోళన చెందుతున్నారు. ఈ మేజర్ కాలువ అడవి పాలెం గ్రామ సమీపంలో ఉన్న అద్దంకి బ్రాంచ్ కెనాల్ నుంచి విడిపోయి 15 కిలోమీటర్లు ప్రయాణించి బండివారిపాలెం వద్ద ముగుస్తుంది. గత సంవత్సరం సాగునీరు లేనందున రైతులు మాగాణి భూమి సాగు చేయలేదు. రైతులు మెట్ట పంట వైపు మొగ్గు చూపారు. అయితే ఈ ఏడాది పుష్కలంగా సాగునీరు రావటంతో రైతులు ఎక్కువగా వరి సాగు చేశారు. అయితే ఈ మేజర్ కాలువ నాచు, గడ్డితో నిండిపోయింది. దీంతో దిగువన వరి సాగుచేసిన భూమికి సాగునీరు అందటం లేదు. ఈ కాలువకు మరమ్మతులు చేపట్టకపోవడంతో సాగునీరు దిగువకు వెళ్లడం లేదు. దీంతో వేసిన వరి నాట్లు ఎండిపోయే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు. ఈ మేజర్ కాలువ కింద రైతులు 7,980 ఎకరాలలో సాగు చేశారు. అందులో మాగాణి 3,400 ఎకరాలు, మెట్ట 4,580 ఎకరాలలో సాగు చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కాలువలో పేరుకుపోయిన నాచును, అల్లుకుపోయిన గడ్డిని వెంటనే తొలగించి చివరి సాగు భూములకు సాగునీరు అందించాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

నాచు, గడ్డి పెరిగి కాలువలో నిలిచిపోయిన నీటి ప్రవాహం

విద్యార్థిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

రన్నింగ్‌లో పెసర్లంక విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మండలంలోని పెసర్లంక దేవభక్తుని కోటయ్య ఉన్నత పాఠశాల విద్యార్థిని కాక్కిలిగడ్డ నిహారిక ఉమ్మడి గుంటూరు జిల్లా స్థాయిలో 100 మీటర్ల పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల హెచ్ఎం షేక్ మహబూబ్ బాషా తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ నిహారిక రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నికై రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థినితో పాటు పాఠశాల పి.డి. దాసరి వెంకట ప్రసాద్‌ను ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి - చీరాల

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో జరిగే ఆటల పోటీలకు ఉమ్మడి ప్రకాశం జిల్లా జట్టుకు కొత్తపేట జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్ఎం జి.శ్రీనివాసరావు తెలిపారు. బేస్ బాల్ అండర్ 17 పోటీలలో కె.ఏసోబు, ఓ.ప్రసాద్, ఎస్.శ్రావణి, బేస్‌బాల్ అండర్ 14 విభాగంలో ఎన్.జయచంద్రిక, ఇ.వెంకాయమ్మ, అదేవిధంగా అండర్ 14 బాలికలు రన్నింగ్‌లో ఎమ్.రేఖ ఎంపికయ్యారని తెలిపారు. హైస్కూల్ విద్యార్థులు వివిధ క్రీడలకు ఎంపిక అవటం పట్ల పాఠశాల డెవలప్‌మెంట్ కమిటీ అధ్యక్షులు గవిని నాగేశ్వరరావు, ఎస్ఎంఎస్ చైర్మన్ విజయ విక్టోరియా రాణి, వ్యాయామ ఉపాధ్యాయులు సీతా దేవి హనుమంతరావు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అబినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

సైకిళ్లు అందజేస్తున్న దాతలు

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-బాపట్ల

బాలికా విద్యను ప్రోత్సహించేందుకు విశేష కృషి చేస్తున్నట్లు రోటరీ క్లబ్ ఆఫ్ బాపట్ల కార్యదర్శి వేజండ్ల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పట్టణంలో పలు పాఠశాలల్లో ఎంపిక చేసిన విద్యార్థినిలకు ఉచిత సైకిళ్లు పంపిణీ చేశారు. రోటరీ సంస్థకు సహకరించిన విల్జన్ ప్రాజెక్ట్ ప్రతినిధులకు ఈ సందర్భంగా శ్రీనివాసరావు ధన్యవాదాలు తెలిపారు. సైకిళ్లు తీసుకున్న విద్యార్థినిలు సకాలంలో స్కూలుకు వచ్చి బాగా విద్యనభ్యసించి ఉత్తమ ఫలితాలలతో ఉత్తీర్ణత సాధించి చదువుకున్న పాఠశాలకు, తల్లిదండ్రులకు, రోటరీ సంస్థకు పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అఫ్ బాపట్ల అధ్యక్షులు కోళ్ళపూడి ఉపేంద్ర గుప్తా, సర్వీస్ ప్రాజెక్ట్స్ డైరెక్టర్ జిట్టా శ్రీనివాసరావు, సీనియర్ రోటరీ సభ్యులు బూర్లె రామ సుబ్బారావు, బొట్టు కృష్ణ పాల్గొన్నారు.

నాగసూరి బాలకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

క్రీడా దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో స్థానిక రోటరీ కార్యాలయంలో శ్రీ వెంకటేశ్వర మెడికల్ అధినేత నాగసూరి బాలకృష్ణ సౌజన్యంతో తాళ్లూరు ప్రభుత్వ హైస్కూల్ బాలికా విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య మాట్లాడుతూ బాలికలు చదువుతోపాటు ఆటలలో కూడా బాగా రాణించాలన్నారు. దాత నాగసూరి బాలకృష్ణని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, కార్యదర్శి చుండూరి మురళీ సుధాకరరావు ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, సందిరెడ్డి శ్రీనివాసరావు, అలహరి హరిప్రసాద్, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, తాళ్లూరి బాబురావు జాగర్లమూడి శివకుమారి, వ్యాయామ అధ్యాపకుడు పఠాన్ కరిముల్లా, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో, విశ్రాంత ప్రొఫెసర్ జాగర్లమూడి శివకుమారి సౌజన్యంతో, చక్రాయపాలెం ఉన్నత పాఠశాలకు ఐరన్ బీరువా బహూకరించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కెవి.శ్రీనివాసరావు అధ్యక్షత వహించిన సభలో వక్తలు మాట్లాడుతూ విద్యార్థులు మంచి అలవాట్లతో క్రమశిక్షణతో చదవాలన్నారు.

మెగా జాబ్ మేళాకు భారీ స్పందన

825 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలోని కామేపల్లి కళ్యాణ మండపంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో మంగళవారం నిర్వహించిన మెగా జాబ్ మేళాకు భారీ స్పందన లభించింది. మొత్తం 36 కంపెనీలు పాల్గొన్నాయి. జాబ్ మేళాకు 2,390 మంది అభ్యర్థులు హాజరు కాగా, 525 మందికి గొట్టిపాటి హర్షవర్ధన్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. మరో 300 మందిని రెండో రౌండ్ ఇంటర్వ్యూకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి చూపడమే ఏకైక లక్ష్యంగా ముందుకు వెళాతున్నామని అన్నారు. జాబ్ మేళాలో పాల్గొన్న కొంతమందికి ఉద్యోగ అవకాశాలు రాకపోయినా నిరుత్సాహపడకుండా తిరిగి ప్రయత్నించాలని సూచించారు. రాబోయే రోజుల్లో మరిన్ని జాబ్ మేళా నిర్వహిస్తామని హర్షవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు, అసిస్ట్ సంస్థ ప్రతినిధులు జాష్టి కృష్ణ హరీష్, విష్ణుప్రియ, హెచ్ఆర్సీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

నియామక పత్రం అందజేస్తున్న గొట్టిపాటి హర్షవర్ధన్

హెచ్ఐవి నివారణపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

హెచ్ఐవి బాధితుల పట్ల వివక్షత చూపించకుండా వారి పట్ల ప్రేమ ఆప్యాయత కలిగి ప్రభుత్వం అందించే వైద్య సేవలు గురించి క్షేత్రస్థాయిలో తెలియజేయాలని హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ అన్నారు. మంగళవారం అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం ఆవరణలో మండల పరిధిలోని సచివాలయ మహిళా పోలీసులకు, స్టేషన్ సిబ్బందికి మీకు తెలుసా ఐఇసి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన గురించి మార్టూరు ఔట్ రీచ్ వర్కర్లు కంద్రాతి దుర్గా జె.రూతు, హెల్ప్ విముక్తి ప్రకాశం జిల్లా కోఆర్డినేటర్ మల్లెల మెహరున్నీసా ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఏఎస్ఐ షేక్ మహబూబ్ బాషా, ఆంజనేయులు మాట్లాడుతూ మానవ సమాజాన్ని పట్టిపీడిస్తున్నహెచ్ఐవి ఎయిడ్స్‌ను శాశ్వతంగా నిర్మూలించాలన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి కొన్ని దశాబ్దాలుగా మానవులపై దుష్పరిణామాలు చూపిస్తున్నదన్నారు. ప్రభుత్వ, హెల్ప్ స్వచ్ఛంద సంస్థ, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో ఐఇసి హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనపై 'మీకు తెలుసా' కార్యక్రమం ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ రైటర్ సాయిరాం, రమేష్, సచివాలయ మహిళా పోలీస్ సిబ్బంది, హెల్ప్ మార్టూరు పిఈలు షేక్ సల్మా, ప్రమీల, రమ్య, సరోజినీ పాల్గొన్నారు.

సూర్యలంక రోడ్డు వెంట చెత్త తొలగింపు

ప్రజాశక్తి-బాపట్ల

కార్తీక మాసం సందర్భంగా సూర్యలంక బీచ్‌కు వచ్చే పర్యాటకుల సౌకర్యం కోసం ఆ మార్గంలో రహదారి వెంట చెత్తాచెదారాన్ని తొలగించే పనులు చేపట్టినట్లు మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి తెలిపారు. మంగళవారం సూర్యలంక రోడ్డు మార్జిన్ చదును చేసే పనులను సిబ్బందితో కలిసి ఆయన పరిశీలించారు. కార్తీక మాసంతోపాటు ప్రత్యేక సెలవు రోజుల్లో సూర్యలంకకు విచ్చేసే పర్యాటకుల రద్దీ దృష్ట్యా పట్టణంలో ప్రధాన రహదారుల మార్జిన్లను సైతం శుభ్రం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ సూచనల మేరకు పట్టణ మురుగనీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని మత్స్యపురి కాలనీ ప్రాంతంలో పరిశీలించారు. మురుగునీటి శుద్ధి ప్లాంట్‌పై అక్కడి కాలనీవాసులతో మాట్లాడారు. జమ్ములపాలెం రోడ్డులోని మునిసిపల్ డంపింగ్ యార్డును నందనవనంగా తీర్చిదిద్దడంతోపాటు, మురుగు నీటిని శుద్ధి చేసేందుకు సంబంధిత సంస్థ ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. త్వరలోనే నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన వెల్లడించారు. కమిషనర్ వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్లు డి.శ్రీనివాసరావు, సి.హెచ్.కరుణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు షేక్ ఇమామ్, శివరామకృష్ణ పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న కమిషనర్ రఘునాథరెడ్డి

శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కొండయ్య

తిరుమలలో ఎమ్మెల్యే కొండయ్య

ప్రజాశక్తి - చీరాల

తిరుమల తిరుపతి శ్రీ వేంకటేశ్వర స్వామిని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, బాలకొండమ్మ దంపతులు, యువనేత గౌరీ అమర్నాథ్‌లు మంగళవారం దర్శించుకున్నారు. వీరి వెంట ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేదాశ్వీరచనాలు ఇచ్చి, తీర్థప్రసాదాలు అందజేశారు. కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకోవటం ఆనందంగా ఉందన్నారు.

'వెలిగొండ' మొదటి సొరంగం ద్వారా

నీటిని విడుదల చేయాలి

మంత్రి నిమ్మలకు సిపిఎం విజ్ఞప్తి

ప్రజాశక్తి-మార్కాపురం

వెలిగొండ ప్రాజెక్టు మొదటి సొరంగం ద్వారా నీటిని విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును సిపిఎం మార్కాపురం పట్టణ కార్యదర్శి డి.సోమయ్య విజ్ఞప్తి చేశారు. మంగళవారం వెలిగొండ పర్యటన అనంతరం మార్కాపురంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంత్రి నిమ్మలతో సోమయ్య అర్జీ అందించారు. నిర్వాసిత కుటుంబాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ వెంటనే చెల్లించాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులకు కటాఫ్ డేట్ పెంచాలన్నారు. మొదటి సొరంగం పనులు సంపూర్ణంగా ముగిశాయని, మొదటి సొరంగం ద్వారా నీరు విడుదల చేసి నల్లమల్ల సాగర్‌లో నింపేలా చర్యలు తీసుకోవాలని, ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని కోరారు. అర్జీ అందజేసిన వారిలో సిపిఎం నాయకులు డికెఎం రఫి, గుమ్మా బాలనాగయ్య తదితరులు ఉన్నారు.

మంత్రి నిమ్మలకు విన్నవిస్తున్న సిపిఎం నాయకులు

– సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఐ మార్కాపురం నియోజకవర్గ కార్యదర్శి అందె నాసరయ్యలు మంత్రి నిమ్మలతో మాట్లాడారు. వెలిగొండ ప్రాజెక్టు ఆవశ్యతకను వివరించారు. రూ.2 వేల కోట్లు కేటాయించాలని, వీలైనంత త్వరగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు.

'బెల్టు' తీస్తాం..

- అధిక రేట్లకు మద్యం అమ్మినా, బెల్టు షాపులు పెట్టినా చర్యలు
- ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశం

మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఎమ్మార్పీ ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మినా, బెల్టు షాపులు పెట్టినా, బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేసే షాపులపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రకాశం ఎస్పీ ఏఆర్.దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు అధికారులు మరియు ఎక్సైజ్ అధికారులతో జిల్లా ఎస్పీ ఎ.ఆర్ దామోదర్ మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించి.. పలు సూచనలు తెలియజేశారు. ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధరల కంటే అధిక రేట్లకు మద్యం అమ్మితే ఆ షాపులను సీజ్ చేసి కేసుల నమోదు చేయాలన్నారు. జిల్లాలో బెల్ట్ షాపులపై ప్రత్యేక నిఘా పెట్టాలని, వాటికి ఎక్కడి నుండి ఎలా సరఫరా అవుతుందో ఆ లింక్ ను ఛేదించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. మద్యం షాపులు/బార్ అండ్ రెస్టారెంట్ నిర్ణీత సమయంలోనే ఓపెన్/క్లోజ్ చేసేలా చేయాలని, నాటు సారాయి, గంజాయి, బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయాలని ఆదేశించారు. ఇతర రాష్ట్రాల అక్రమ మద్యంపై జిల్లాలో ప్రత్యేక నిఘా పెట్టాలని, మద్యం షాపు వద్ద రేట్లను డిస్ ప్లే చేసే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. నాటుసారా/లిక్కర్ సంబంధిత పాత కేసులో ముద్దాయిలను ముందస్తుగా బైండోవర్ చేయాలని, ఎక్కువ కేసులు నమోదైతే వారిపై పిడి యాక్ట్ ప్రతిపాదనలు కూడా పంపించాలని పేర్కొన్నారు. కేసులోని ముద్దాయిలను పట్టుకోవడానికి సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలన్నారు. స్థానిక పోలీసులు మరియు ఎక్సైజ్ పోలీసులు సమన్వయంతో విధులు నిర్వహించాలని, విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమావేశంలో ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ హేమంత్ నాగరాజు, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ విజయ, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) నాగేశ్వరరావు, డిపిఇఒ మొహిద్దీన్, ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఒంగోలు ఏఈఎస్ వెంకట్, మార్కాపురం ఏఈఎస్ బాలయ్య, ఏఈఎస్ ఎన్ఫోర్స్మెంట్ జనార్దన్‌రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు, సింగరాయకొండ సిఐ హజరత్తయ్య, చీమకుర్తి సీఐ సుబ్బారావు, కనిగిరి సీఐ ఖాజావలి, ఎక్సైజ్ సీఐలు మరియు ఎస్సైలు పాల్గొన్నారు.

బైక్‌పై వస్తున్న మంత్రులు నిమ్మల, స్వామి, ఎమ్మెల్యే కందుల

బైక్‌లపై 'వెలిగొండ'కు..

వెలిగొండను పరిశీలించేందుకు మంత్రి నిమ్మల రామానాయుడు మంగళవారం ప్రాజెక్టు వద్దకు విచ్చేశారు. ఆయన వెంట మంత్రులు గొట్టిపాటి, స్వామి, కలెక్టర్, ఎమ్మెల్యేలు బైక్‌పైనే ప్రాజెక్టు వద్దకు వచ్చారు.

బైక్‌పై గొట్టిపాటి లక్ష్మి, కలెక్టర్..

బైక్‌పై వెళుతున్న దామచర్ల, ఉగ్ర

అయూబ్ మరణం తీరని లోటు

'శ్రీరామ్' హాస్పిటల్ డాక్టర్ వంశీకృష్ణ

ప్రజాశక్తి -ఒంగోలు సబర్బన్

ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి మాజీ నాయకులు, ముస్లిం సామాజిక ఉద్యమ నాయకులు మహ్మద్ అయూబ్ మరణం ముస్లిం, మైనారిటీ సమాజానికి తీరని లోటని స్థానిక శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్యశాల అధినేత, డాక్టర్ చాపల వంశీకష్ణ అన్నారు. ఎండి అయూబ్ 6వ వర్ధంతి కార్యక్రమాన్ని ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి, అయూబ్ కుటుంబ సభ్యులు మంగళవారం చంద్రయ నగర్‌లోని ఆయన నివాసం వద్ద నిర్వహించారు. ముందుగా అయూబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తరువాత ఓ పేద మహిళకు రూ.5 వేలు ఆర్థిక సాయం చేసి, మరి కొంత మంది పేదలకు బియ్యం, నిత్యవసర వస్తువులు డాక్టర్ వంశీకష్ణ చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ రచయిత నబీ కరీంఖాన్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఇస్మాయిల్, పఠాన్ కరిముల్లాఖాన్, అయూబ్ కుమారులు మహ్మద్ ఆషిక్, మహ్మద్ అర్షద్, కుటుంబ సభ్యులు షేక్ ఉస్మాన్ షరీఫ్, సయ్యద్ ఇర్ఫాన్, సుభాని, రఫీ, సుభాన్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న డాక్టర్ వంశీకృష్ణ

ప్రతిపాదిత పనుల ప్రదేశాల పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలోని 6, 7, 9, 10, 19, 15, 35వ డివిజన్‌లలో నూతనంగా ప్రతిపాదించిన అభివృద్ధి పనుల ప్రదేశాలను నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ కే వెంకటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. ప్రతిపాదిత పనులు ఎప్పుడు ప్రారంభమవుతాయి, ఎప్పుడు మొదలవుతాయి అనే విషయాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో ప్రాధాన్యత కార్యక్రమంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. వీరి వెంట కార్పొరేటర్లు దాచర్ల రమణయ్య, శాండిల్య, కార్పొరేషన్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సమాజ శ్రేయస్సు కోసం..

రక్తదానం చేయటంలో ముందుండాలి

ఎస్పీ దామోదర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రక్తదానం ప్రాణదానంతో సమానమని, సమాజ శ్రేయస్సు కోసం రక్తదానం చేయటంలో అందరూ ముందుండాలని ఎస్పి ఏఆర్ దామోదర్ తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ (రిమ్స్), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మరియు కిమ్స్ బ్లడ్ బ్యాంకు వారి సహకారంతో జిల్లా పోలీస్ కళ్యాణ మండపంలో మంగళవారం ఎస్పీ రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 500 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఎస్పీ సర్టిఫికేట్‌లను అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, ఏఆర్ ఏఎస్పీ అశోక్‌బాబు, డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ చంద్రశేఖర్, పోలీస్ యూనిట్ డాక్టర్ భాను మతి, డాక్టర్లు సుబ్బారావు, లియాహుల్లాన్, సింధూర, ఎస్బి ఇన్స్పెక్టర్ కె.వి.రాఘవేంద్ర, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఒంగోలు వన్ టౌన్ సీఐ నాగరాజు, ఒంగోలు రూరల్ సీఐ శ్రీకాంత్ బాబు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ అందజేస్తున్న ఎస్పీ దామోదర్

దళిత రైతు ఆత్మహత్యకు

భూఆక్రమణే కారణం!

- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, పోలీసుల వేధింపులు కూడా..!

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

భూమి ఆక్రమణకు గురికావడం, రెవెన్యూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడం వల్లే బల్లికురవ మండలం చిన్న జమ్ములమడక గ్రామానికి చెందిన చింతల శ్రీను అనే దళిత రైతు ఆత్మహత్య చేసుకున్నారు. బాధిత రైతు ఈ నెల 21న తాను ఆత్మహత్యకు పాల్పడే ముందు సెల్ఫీ వీడియో ద్వారా తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. గతంలో ఆయన రెవెన్యూ అధికారులకు విన్నవించిన వివరాల మేరకు.. రైతు చింతల శ్రీనుకి వారసత్వంగా వచ్చిన నాలుగు ఎకరాల భూమిని అదే గ్రామానికి చెందిన మన్నేపల్లి వెంకటేశ్వర్లు మరి కొందరు ఆన్లైన్లో పేర్లు మార్చి ఆక్రమించారు. తన భూమి ఆక్రమణపై చింతల శ్రీను అనేక సంవత్సరాలుగా బల్లికురవ తహశీల్దార్ కార్యాలయం, బాపట్ల కలెక్టరేట్ చుట్టూ తిరిగాడు. ఆక్రమణదారుల్ని తమ వద్ద హక్కు పత్రాలు తేవాలని అధికారులు ఆదేశించారు. ఆక్రమణదారులు ఎలాంటి పత్రాలూ తేలేకపోయారు. కానీ తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చిన తరువాత వారు ఆ భూమికి సంబంధించిన డాక్యుమెంట్లు ఆర్డీవో ముందు చూపెట్టారు. దీనికి తోడు బల్లికురవ పోలీస్ సిబ్బంది కూడా రైతు చింతల శ్రీనుని అనేక సార్లు పోలీస్ స్టేషన్‌కు పిలిపించి భూమి వైపుకు వెళితే కేసులు పెట్టి జైలుకు పంపిస్తామని బెదిరించారు. భయపడిన చింతల శ్రీను తన గ్రామం వదిలి అద్దంకిలోని తన బంధువుల ఇంటికి చేరుకున్నాడు. అయినప్పటికీ అధికారం అండగా ఆక్రమణదారులు, పోలీస్ వేధింపులు జరుగుతూనే వచ్చాయి. ఈ క్రమంలో ఈనెల 21వ తేదీన చింతల శ్రీను తన మరణానికి కారకులంటూ మండూరి వెంకటేశ్వర్లు, డ్రైవర్ బాబు, మన్నేపల్లి వెంకటేశ్వర్లు, మన్నేపల్లి మారుతీ రావు, కనపర్తి అర్జున్, ముట్లూరి అంజయ్య, పరిమి సుబ్బారావు పేర్లు చెప్పి తన మరణానికి వీళ్లే కారణమని సెల్ఫీ వీడియో తీసుకొని పురుగుమందు తాగాడు. బంధువులు చింతల శ్రీనును ముందుగా అద్దంకిలోని ప్రైవేట్ హాస్పటల్లో చేర్పించారు. నాలుగు రోజుల చికిత్స అనంతరం శ్రీను ఆరోగ్యం విషమించడంతో ఒంగోలు రిమ్స్ హాస్పటల్ కు తరలించారు. చింతల శ్రీను మాట్లాడలేని స్థితిలో అతని కుమారుడు రిమ్స్‌లో ఉన్న అవుట్ పోస్ట్ పోలీసులకు స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది. అద్దంకి పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుగా నమోదయింది.

నిందితులను అరెస్టు చేయాలి

మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఇలాకాలో దళిత రైతు ఆత్మహత్యకు కారకులైన వారిని అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

మహిళలు స్వయంశక్తితో ఎదిగేలా చేయూత

- మేయర్ గంగాడ సుజాత - మెప్మా అర్బన్ మార్కెట్ ప్రారంభం

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

మహిళలు స్వయం శక్తితో ఎదిగేందుకు అందరూ చేయూతనివ్వాలని నగర మేయర్ గంగాడ సుజాత, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ సతీమణి నాగ సత్యలత అన్నారు. మెప్మా ఆధ్వర్యంలో స్థానిక బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ వద్ద సోనోవిజన్ పక్కన నూనంగా నెలకొల్పిన మెప్మా అర్బన్ మార్కెట్‌ను వారిద్దరూ కలిసి మంగళవారం ప్రారంభించారు. మేయర్ మాట్లాడుతూ మహిళలు తయారు చేసి స్టాల్స్‌గా ఏర్పాటు చేసిన ఉత్పత్తులు ఎంతో ఆకర్షితంగా సరసమైన ధరల్లో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దామచర్ల నాగ సత్యలత మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రోత్సహించేందుకు గాను వారి ఉత్పత్తులను అందరూ కొనుగోలు చేయాలని కోరారు. మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ టి రవికుమార్ మాట్లాడుతూ ప్రతినెలా రెండు రోజుల పాటు నగరంలోని వివిధ ప్రదేశాల్లో మెప్మాఅర్బన్ మార్కెట్లు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల్లోని మహిళల ఉత్పత్తులను విస్తత పరిచేందుకు ఇలాంటి నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో మెప్మా సిటీ మిషన్ మేనేజర్ కల్పన, రిసోర్స్ పర్సన్‌లు, స్వయం సహాయ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అద్దంకి

బైక్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన అద్దంకి-మేదరమెట్ల రోడ్డులోని బలరామకృష్ణపురం సమీపంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండల పరిధిలోని విప్పర్లవారిపాలెం గ్రామానికి చెందిన బొనిగల బ్రహ్మయ్య (40) వ్యక్తిగత పనుల మీద అద్దంకి పట్టణానికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్తున్నాడు. బలరామకృష్ణపురం సమీపంలో వెనుక వైపు నుంచి లారీ ఢీకొట్టడంతో ద్విచక్రవాహనం పైనుండి పడి అక్కడికక్కడే మృతి చెందాడు. ద్విచక్రవాహనాన్ని కిలోమీటరు దూరం వరకు ఈడ్చుకెళ్ళింది. స్థానికులు ప్రమాదాన్ని గమనించి లారీని నిలిపివేశారు. కాగా లారీ డ్రైవర్ మద్యం మత్తులో నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిసరాలను పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

బైక్‌ను ఈడ్చుకెళ్లిన లారీ

పాముకాటుకు కూలీ మృతి

ప్రజాశక్తి - పంగులూరు

పాముకాటుకు వ్యవసాయ కూలీ మృతి చెందిన సంఘటన మండలంలోని కొండమూరులో సోమవారం జరిగింది. అందిన సమాచారం మేరకు.. గ్రామానికి చెందిన నాయుడు వెంకటేశ్వరమ్మ (43) వ్యవసాయ కూలీ. ఎప్పటిలాగే సోమవారం కూడా మినుము కోత పనికి వెళ్ళింది. పనిచేస్తుండగా మినుములో ఉన్న పాము ఆమెను కాటు వేసింది. విషయాన్ని గమనించిన తోటి కూలీలు ఆమెను ఆటోలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే మృతి చెందారు. వెంకటేశ్వరమ్మ భర్త అచ్చయ్య 11 సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. వెంకటేశ్వరమ్మకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. రేణింగవరం పోలీసులు కేసు నమోదు చేశారు.

మృతి చెందిన వెంకటేశ్వరమ్మ

మాట్లాడుతున్న జడ్జి వెంకటేశ్వర్లు

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి

రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి - రేపల్లె

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం రేపల్లె సబ్ జైల్‌లో ఖైదీలకు చట్టాల అమలు, వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సబ్ జైలులో శిక్ష అనుభవిస్తున్న ఖైదీలు న్యాయస్థానాలలో అమలు చేస్తున్న చట్టాలు, వాటి వలన కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. లోక్ అదాలత్, అరెస్టులు, బెయిలు, ఉచిత న్యాయ సహాయం పొందే విధానం గురించి ఖైదీలకు వివరించారు. సబ్‌జైల్లో అందుతున్న భోజన వసతులు, ఇతర సదుపాయాల గురించి ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలును న్యాయమూర్తి సందర్శించారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ అడ్వకేట్ కొండపల్లి శ్రీనివాసరావు, సబ్ జైలు అధికారి టి.వెంకటేశ్వరరావు, జైలు సిబ్బంది, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుళ్లు, ఖైదీలు పాల్గొన్నారు.

కరెంటు తీగలపైనే కడతేరాడు..

విద్యుత్ షాక్‌తో ఎలక్ట్రీషియన్ మృతి

ప్రజాశక్తి-వేటపాలెం

డానియల్ (ఫైల్)

తీగలపై వేలాడుతున్న మృతదేహం

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చెల్లారెడ్డి పాలెంలోని వివేకానంద కాలనీలో మంగళవారం చోటుచేసుకుంది. స్థానికులు, అధికారుల కథనం ప్రకారం.. చల్లారెడ్డిపాలెంలో కాంట్రాక్ట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న సారికొక్కు డానియల్ (35) వివేకానంద కాలనీలో వీధిలైట్లు కనెక్షన్ నిమిత్తం సోమవారం విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి లైన్ తీసుకున్నారు. మిగిలిపోయిన కొరవపని మంగళవారం పూర్తి చేయడానికి విద్యుత్ స్తంభం ఎక్కాడు స్తంభం ఎక్కే క్రమంలో వీపుపై వైర్లు తాకడంతో విద్యుత్ షాక్‌తో స్తంభంపైనే కరెంటు తీగలపై విగత జీవుడై వేలాడుతున్నాడు. విద్యుత్ శాఖ ఏఈ అరుణ్ కుమారి, సచివాలయం సెక్రటరీ వినయ్, వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు ఘటన స్థలానికి చేరుకొని తీగలపై వేలాడుతున్న మృతదేహాన్ని కిందికి దించారు. మృతుడి బంధువులు ఆందోళనకు దిగడంతో వేటపాలెం ఎంపీడీవో ఎం.రాజేష్ బాబు విద్యుత్ ప్రమాదం వెనక ఎవరు తప్పిదం ఉందో పోలీస్ శాఖ చేత విచారణ జరిపిస్తానని పంచాయతీ పరంగా అందించాల్సిన బెనిఫిట్స్‌ను ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. పోస్టుమార్టం నిమిత్తం చీరాల ఏరియా వైద్యశాలకు తరలించినట్లు వేటపాలెం ఎస్ఐ మీసాల వెంకటేశ్వర్లు తెలిపారు.

2న బారక్‌పూర్ ఉత్సవాలు

ప్రజాశక్తి-బాపట్ల

బ్రిటీష్ అధికారులపై భారతీయ సిపాయిలు 1824లో మొదటిసారిగా చేసిన బారక్‌పూర్ తిరుగుబాటు చరిత్రాత్మకమైందని ఫోరం ఫర్ బెటర్ బాపట్ల కార్యదర్శి పిసి సాయిబాబు అన్నారు. బారక్ పూర్ తిరుగుబాటు ద్విశతాబ్ది ఉత్సవాలను నవంబర్ 2న ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం ఈ ఉత్సవాలకు సంబంధించి కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయిబాబు మాట్లాడుతూ భారత స్వాతంత్రోద్యమ పోరాటంలో బారక్ పూర్ తిరుగుబాటు ఒక ఉజ్వలమైన ఘట్టం అన్నారు. నవంబర్ 2న జరిగిన ఈ తిరుగుబాటులో 180 మందికి పైగా సిపాయిలు, పౌరులు ఆసువులు బాసారన్నారు. 1857 ప్రథమ స్వాతంత్ర సంగ్రామానికి ఈ తిరుగుబాటు నాంది ప్రస్తావనగా నిలిచిందన్నారు. ఈ తిరుగుబాటు నాయకుడైన బిందీ తివారీని బ్రిటిష్ అధికారులు బహిరంగంగా ఉరి తీశారని తెలిపారు. ఆయన పేరుతో బారక్ పూర్‌లో 'బింది బాబా దేవాలయం' నిర్మించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.నాగమణి, అధ్యాపకులు ఏవీ రమణారావు, పద్మజ, సుశీలావతి, సునీత, గౌరీ, భాస్కర రావులు పాల్గొన్నారు.

ఉత్సవాల కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నిర్వాహకులు

బాలల హక్కులను పరిరక్షించాలి

ప్రజాశక్తి-టంగుటూరు

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్యులు బత్తుల పద్మావతి మంగళవారం టంగుటూరు మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి అధ్యాపకులతో సమావేశమై సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం విద్యార్థుల విద్యా ప్రగతి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ స్టాక్ నిశితంగా పరిశీలించారు. బీసీ బాలికల వసతి గృహాన్ని సందర్శించి అక్కడ స్థితిగతులను పరిశీలించారు. భవిత కేంద్రాన్ని సందర్శించి అక్కడ వసతులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చెంచు పున్నయ్య, తన్నీరు బాలాజీ, ఎంపీడీవో దేవసేన కుమారి, ఆర్ఐ హనుమంతరావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ సిబ్బంది వీరాంజనేయులు, అనిత, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఇ-కెవైసి చేయించుకోవాలి

ప్రజాశక్తి - గిద్దలూరు

రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ బుకింగ్ కోసం వినియోగదారులు ఇకెవైసి చేయించుకోవాలని స్థానిక శ్రీ రామా భారత్ గ్యాస్ సర్వీస్ మేనేజర్ శివ తెలిపారు. ఇకెవైసి చేయించుకొనేవారు గ్యాస్ బుక్, రేషన్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ కార్డు మరియు మొబైల్ నెంబర్‌తో గ్యాస్ ఏజెన్సీ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

మొక్కలు పంపిణీ

ప్రజాశక్తి-కొల్లూరు

కొల్లూరులోని శ్రీ సాయి వాసవి విద్యానికేతన్ స్కూల్‌లో విద్యార్థులకు 250 తైవాన్ మొక్కలను గ్రామ పంచాయతీ కార్యదర్శి బి.మల్లికార్జున్ అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి వాసవి విద్యా సంస్థ డైరెక్టర్ శ్రీనివాసరావు, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు గుమ్మడి రామ్మోహన్ రావు, ఉపాధ్యాయులు పి.లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి - నిజాంపట్నం

నిజాంపట్నం పంచాయతీ పరిధిలోని ఇస్లాంపేటలో నివాసం ఉంటున్న చాందినీకి జట్పీటీసీ నర్రా సుబ్బయ్య ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇంట్లోని కుట్టుమిషన్, దుస్తులు, సామాగ్రి కాలిపోయాయి. విషయం తెలుసుకున్న నిజాంపట్నం జడ్పీటీసీ బాధితురాలికి తన వంతుగా ఆర్థిక సహాయం అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈయన వెంట టీడీపీ మైనార్టీ సీనియర్ నాయకులు ఖాదర్ బాబు తదితరులు ఉన్నారు.

మేదరమెట్ల గ్రామసభకు 31 అర్జీలు

ప్రజాశక్తి-మేదరమెట్ల

మండలంలోని సోమవారప్పాడులో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 31 అర్జీలు వచ్చినట్లు తహశీల్దార్ జి.వి.సుబ్బారెడ్డి తెలిపారు. భూమి ఆన్‌లైన్ సర్వే ద్వారా వచ్చిన తప్పులను సరి చేసుకోవటానికి గ్రామ సభ నిర్వహించారు. ఈ అర్జీలు 15 రోజులలో పరిష్కారం అవుతాయని సంబంధించిన విఆర్‌ఓను సంప్రదించాలని అర్జీదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొనిగల ఎలిసెమ్మ, ఆర్ఐ, కార్యదర్శి లక్ష్మీ కాంత్, వివిధ గ్రామాల వీఆర్వోలు, వీఆర్ఏల పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - చీరాల

చీరాల రోటరీ మరియు ఇన్నర్ వీల్ క్లబ్‌ల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం యువజన వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ విద్యార్థులలోని సృజనాత్మకతను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం ఈ యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మూడో రోజు వికశిత్ భారత్ 2047 అనే అంశంపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో వివిధ పాఠశాలల నుండి 203 మంది బాలబాలికలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చందలూరి బాల వెంకటేశ్వరరావు, వలివేటి మురళీకృష్ణ, పోలుదాసు రామకృష్ణ, దోగుపర్తి వెంకట సురేష్, చీరాల కృష్ణమూర్తి, టి.మల్లిఖార్జునరావు, జి.వై.ప్రసాద్, టి.లక్ష్మి ప్రతాప్, మామిడాల శ్రీనివాసరావు, తల్లం సాయి గోపాలకృష్ణ, ఎంవి రామారావు, గుర్రం రాఘవరావు, చుక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మండల కార్యాలయంలోనే పంచాయతీ రికార్డులు

- అవకతవకలు జరగడంతో స్వాధీనం చేసుకున్న ఉన్నతాధికారులు
- తిరిగి పంచాయతీకి అప్పగించని వైనం
- భట్టిప్రోలులో నిలిచిన అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-భట్టిప్రోలు

మేజర్ పంచాయతీగా ఉన్న భట్టిప్రోలు గ్రామ పంచాయతీకి చెందిన వివిధ రకాల రికార్డులు అధికారులు పరిశీలనకై స్వాధీనపర్చుకొని రెండు నెలలు గడిచింది. గ్రామ పంచాయతీ కార్యాలయంలో అనేక అవకతవకలు జరిగాయని వీటిని ఉన్నతాధికారులు పరిశీలన చేయాలని కోరుతూ పిటిషన్లు దాఖలు అయ్యాయి. దీంతో జిల్లా ఉన్నతాధికారులు డీపీవో ద్వారా కార్యాలయంలో రికార్డులను స్వాధీనం చేసుకొని భట్టిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో భద్రపరిచారు. ఐదు సంవత్సరాల కాలంలో జరిగిన లావాదేవీలకు సంబంధించి రికార్డులను పరిశీలించేందుకు 5 టీంలను ఏర్పాటు చేశారు. ఈ టీంలు ఆయా విభాగాల వారీగా సుమారు పది రోజులుపైగా పరిశీలించి నివేదికలు సిద్ధం చేవారు. ఈ నివేదికను జిల్లా పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్ కమిషనర్ మరోమారు పరిశీలించి దీనిపై తుది నిర్ణయం తీసుకోవలసి ఉంది. కమిటీ పరిశీలన అనంతరం బాధ్యులపై తగిన చర్యలు తీసుకొని రికార్డులను గ్రామపంచాయతీకి అప్పగిస్తారని భావించారు. కానీ పరిశీలన పూర్తయి నెల రోజులైనా నేటికీ ఎలాంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రికార్డులు లేకపోవడంతో పంచాయతీలో సిబ్బంది ఏ పని చేయడానికి అవకాశాలు లేకుండా ఖాళీగా కూర్చోవాల్సిన దుస్థితి నెలకొంది. అంతేకాక పంచాయతీలో ఎలాంటి అభివృద్ధి పని చేపట్టాలన్నా దానికి సంబంధించిన రికార్డులలో నమోదు చేసుకోవలసి ఉంది. రికార్డులు అందుబాటులో లేకపోవడంతో ఎలాంటి అభివృద్ధి పనులు చేయడానికి అవకాశం లేకుండా పోయిందని అధికారులు వాపోతున్నారు. పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా ఉన్నతాధికారులు రికార్డులు అప్పగించాలని ప్రజలు కోరుచున్నారు. ఈ విషయంపై ఈవోపీఆర్‌డీ ఊహారాణి మాట్లాడుతూ రికార్డుల పరిశీలనకు ఏర్పాటు చేసిన టీములు వారి పనిని పూర్తి చేశారని దీనిని కమిషనర్ పరిశీలించిన అనంతరం రికార్డులను పంచాయతీకి అప్పగించడం జరుగుతుందన్నారు.

భట్టిప్రోలు మండల కార్యాలయం

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - రేపల్లె

రైతులు సాగు ఖర్చులు తగ్గించుకుని అధిక దిగుబడులు సాధించేందుకు ప్రకృతి వ్యవసాయ పట్ల అవగాహన పెంచుకోవాలని రేపల్లె మండలం వ్యవసాయ శాఖ అధికారి ఆర్.విజయ్ బాబు అన్నారు. రేపల్లె రూరల్ మండలం పోటు మెరక కైతేపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంపై రైతులు అవగాహన పెంచుకుని పర్యావరణ కాలుష్యం తగ్గించు కోవాలని సూచించారు. మానవ ఆరోగ్య విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే సమగ్ర ఎరువులు వాడకం గురించి అవగాహన కల్పించారు. అనంతరం పొలాలను వ్యవసాయ అధికారి పరిశీలించి రైతులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రేపల్లె మండల టిడిపి అధ్యక్షులు రేపల్లె రామాంజనేయులు, గ్రామ విఏఏలు అజయ్, గోపి, విక్రమ్, సాయి, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

కారంచేడు : రైతులకు సబ్సిడీపై శనగ విత్తనాలు అందజేస్తున్నట్లు కారంచేడు వ్యవసాయ అధికారి కె.సుధీర్ బాబు చెప్పారు. కేసవరప్పుడు, రంగప్పనాయుడువారి పాలెం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ శనగ విత్తనాలు కావాల్సిన రైతులు రైతు సేవ కేంద్రంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బిందు, ఐసీఆర్పీ అర్చన, గ్రామ అభ్యుదయ రైతు గరికపాటి పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.

అద్దంకి: రబీలో పంటలకు ప్రధానమంత్రి ఫసల్ బీమాకు నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారిణి ఎస్.దీప్తి మాట్లాడుతూ బిందు మరియు తుంపర సేద్య పరికరాలు రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, ఏనుగంటి వెంకట్రామయ్య, మోటుపల్లి నాగేశ్వరరావు, మల్లాది నటరాజు తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

పర్చూరు: మండలంలోని గర్నెపూడి, కొల్లావారిపాలెం గ్రామాలలోని రైతు సేవా కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ఏవో ఎన్.మేరమ్మ మాట్లాడుతూ రబీలో శనగ పంట సాగు చేసిన ప్రతి రైతు ఇన్సూరెన్స్ పొందాలి అంటే ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించవలసి ఉంటుందన్నారు. పంట సాగు చేసిన రైతులు ఈ-పంట నందు నమోదు చేసుకోవాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతులకు సంవత్సరానికి రూ.20 వేలు నగదు ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డిపార్ట్‌మెంట్ నుంచి కెవన్ ప్రసాద్, విఎఎ కె.హేమావర్థిని, జి.నవీన్ రాజు, గర్నెపూడి వెటర్నరీ అసిస్టెంట్ ఎ.నాగేశ్వరి పాల్గొన్నారు.

నగరం: మండల పరిధిలోని చినమట్లపూడి, సిరిపూడి గ్రామాల్లో పొలం పిలుస్తోంది నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి వి.రమేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు, వ్యవసాయ అనుబంధశాఖలతో కలిపి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కె.నాగ శ్రీనివాస రావు, బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు వై.గంగా పార్వతి, పి.అమరేంద్ర కృష్ణమోహన్, ప్రజాప్రతినిధులు ఎస్.కె. అబ్దుల్ మున్నాఫ్, రైతులు పాల్గొన్నారు.

అమృతలూరు: మండలంలోని కూచిపూడి, ఎడమూరు గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి లోకేశ్వరి రైతులకు పలు సూచనలు అందించారు. ప్రస్తుతం వరి పంట ఈన దశలోనూ, పాలు పోసుకునే దశలో ఉండగా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎప్పటి కప్పుడు పొలాన్ని పరిశీలించుకుంటూ సుడి దోమ, మెడ విరుపు, పాము పడ వంటి తెగుళ్లు సంక్రమించకుండా పరిశీలించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈవోలు, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయించాలి

ప్రజాశక్తి-భట్టిప్రోలు

దుకాణదారులు మద్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని రేపల్లె ఎక్సైజ్ సీఐ దివాకర్ రెడ్ రౌత్ సూచించారు. ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం దుకాణ నిర్వహణదారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్ట్ షాపులను నిర్వహించరాదన్నారు. అలాగే దుకాణం నిర్వహించే సమయాలను, ధరలను సూచిస్తూ బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. మద్యం దుకాణాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు, ఒక్కొక్కరికి మూడు సీసాలకు మించి ఇవ్వరాదనే నిబంధనలు కూడా సక్రమంగా అమలు చేయాలని సూచించారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

ప్రజాశక్తి-వేమూరు

చుండూరు మండలం పెదగాదెలవర్రు గ్రామానికి చెందిన దాసరి హేమావతి గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతోంది. ఈమె సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం సీఎం సహాయనిధి నుంచి రూ. 1,50,850 చెక్కును వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు అందజేశారు.

చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

ప్రజాశక్తి-నిజాంపట్నం

వ్యాపారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని నిజాంపట్నం ఎస్ఐ కె.తిరుపతిరావు సూచించారు. మంగళవారం నిజాంపట్నం మెయిన్ బజార్లో కిరాణా, మర్చంట్స్ అసోసియేషన్ వారికి సీసీ కెమెరాలు ఏర్పాటు, వాహనాల పార్కింగ్ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకు నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో సీసీ కెమెరాల ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. నేర రహిత సమాజ నిర్మాణంలో సీసీ కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయని చెప్పారు. బజార్లో ఒక క్రమ పద్ధతిలో వాహనాలు పార్కింగ్ చేయించాలని కిరాణా, మర్చంట్స్ అసోసియేషన్ వారికి సూచించారు.

ఉపాధి నిధులతో కాలువలు అభివృద్ధి చేయాలి

రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

ప్రజాశక్తి - పంగులూరు

ఉపాధి నిధులతో కాలువలు అభివృద్ధి చేయాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు అన్నారు. మంగళవారం పంగులూరులో విలేకరులతో రామారావు మాట్లాడారు. ఉపాధి నిధుల ద్వారా పంట కాలువల మరమ్మతులు చేయాలని గతంలోనే పంచాయతీ సమావేశాల్లో తీర్మానాలు చేసినప్పటికీ అమలు జరగటం లేదన్నారు. అధికారులు తక్షణమే పంట కాలువల మరమ్మతులను ఉపాధి నిధులతో చేయించాలని కోరారు. సాగునీటి యాజమాన్యం నిర్వహించడానికి తగినంత మంది లస్కర్లు లేకపోవడం వలన సాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని, ఒప్పంద పద్ధతిలోనైనా లస్కర్ల నియామకాలు జరిపి సాగర్ నీటిని చివరి భూముల వరకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామసభలు ఏర్పాటు చేసి రీ సర్వే తప్పులు సరిచేయాలన్నారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

- అనుమతులు లేవంటూ స్టేషన్‌కు తరలింపు -మైనింగ్ అధికారులు, యాజమాన్యాల వాగ్వాదం

ప్రజాశక్తి-చీరాల

ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ యాజమానులు తప్పనిసరిగా ప్రభుత్వ అనుమతులు పొందాలని మైనింగ్ అధికారులు అన్నారు. మంగళవారం అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్నారంటూ మైనింగ్ అధికారులు పలు ట్రాక్టర్లను పట్టుకొని జరిమానా విధించారు. ట్రాక్టర్లను పట్టణ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై చీరాల టూటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ట్రాక్టర్ల యాజమానుల ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం తమకు ఇసుక రవాణా చేసుకునేందుకు అనుమతులు ఇవ్వడంతో తమ సొంత క్వారీలోనే ఇసుకను తోలుకుంటున్నామని తెలిపారు. ప్రభుత్వ అందించే ఉచిత ఇసుకకు మైనింగ్ అధికారులు అడ్డుకొని గత రెండు రోజుల నుంచి అనుమతులు పేరుతో అవరాధ రుసుములు విధిస్తున్నారని ఆరోపించారు. అధికారుల తొందరపాటుతో తాము ఉపాధిని కోల్పోతున్నామని ఆరోపిస్తున్నారు. కొద్దిసేపు అక్కడ గందరగోళ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో సీఐ భూషణం తమ సిబ్బందితో అక్కడకు చేరుకొని ఆందోళనకారులతో, మైనింగ్ అధికారులతో మాట్లాడి సమస్యను సర్దుమణిగేటట్లు చేశారు.

స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న ఇసుక ట్రాక్టర్ యజమానులు

ఆత్మీయ సదస్సుని జయప్రదం చేయండి

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

మాదిగల ఆత్మీయ సదస్సుని జయప్రదం చేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు బుడం గుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ కోరారు. నవంబర్ 11న ఒంగోలులో జరగనున్న మాదిగల ఆత్మీయ సదస్సులో మందా కృష్ణ మాదిగ పాల్గొంటున్న సందర్భంగా కోనంకిలో మంగళవారం మహాజన సోషలిస్ట్ పార్టీ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జె.సుబ్బారావు, పల్లెపోగు నాని, జిల్లా కార్యదర్శి గాలి భాగ్యారావు, తాళ్లూరి ఆమోస్, అనపర్తి సుబ్బారావు, జొన్నల గడ్డ ఏసు పాదం, ఆదామ్, సామ్యూల్, రమేష్ పాల్గొన్నారు.

ఉపాధి పనులను గుర్తించాలి

ప్రజాశక్తి - చీరాల

ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులను గుర్తించాలని కొత్తపేట పంచాయతీ ప్రత్యేక అధికారి శేషయ్య అన్నారు. మంగళవారం స్థానిక కొత్తపేటలోని పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఉపాధి పనుల గుర్తింపునకు గ్రామ సభ నిర్వహించారు.

అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి - పర్చూరు

అనుమతులు లేకుండా టపాసులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని మార్టూరు రూరల్ సర్కిల్ సీఐ శ్రీనివాసరావు హెచ్చరించారు. మంగళవారం సర్కిల్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ టపాసులు విక్రయించే ప్రాంతాల్లోనూ జాగ్రత్తలు పాటించాలన్నారు. విక్రయాల లైసెన్సు పొందిన దుకాణాల్లోనే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా బాణసంచా విక్రయించాలని తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికుల నిరసన

ప్రజాశక్తి-అద్దంకి

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం అద్దంకి మున్సిపల్ మాస్టర్ పాయింట్‌లో ధర్నా చేసి నిరసన తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఆఫీసుల వద్ద నిరసన కార్యక్రమంలో భాగంగా అద్దంకి మున్సిపల్ కార్మికులకి పని భారం తగ్గించాలని పట్టణం విస్తీర్ణానికి అనుగుణంగా కార్మికుల సంఖ్య పెంచి పని భారం తగ్గించాలని ప్రధానమైన డిమాండ్‌తో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వారు తెలిపారు. అదేవిధంగా పనిముట్లు, రక్షణ పరికరాలు, భద్రత సౌకర్యాలు కల్పించాలన్నారు. పీఎఫ్ ఈఎస్ఐ లోపాలు సరిదిద్దాలని, వాహనాలు మరమ్మతులు చేయాలని, ఇంజనీరింగ్ క్లాప్ డ్రైవర్లు జీవో నెంబర్ 36 అమలు చేయాలని, కోవిడ్ కాలంలో తీసుకున్న కార్మికుల్ని ఆప్కాస్‌లో చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తంగరాల వెంకటేశ్వర్లు, గాలి భీష్మ, పి.ఆదాం, కె.నాగేశ్వరరావు, డి.వీరయ్య, సుబ్బయమ్మ, రాఘవయ్య పాల్గొన్నారు. అనంతరం కమిషనర్‌ని కలిసి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి-వేటపాలెం

సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో పోష్ యాక్ట్‌పై అవగాహనా కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.జగదీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా కళాశాల ఇంటర్నల్ కంప్లైయింట్ కమిటీల ద్వారా సురక్షిత వాతావరణం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమములో ఐసిసి కమిటీ ప్రిసైడింగ్ ఆఫీసర్ ఆర్.నాగధనలక్ష్మి, కమిటీ సభ్యులు జె.కవిత, యస్.కె.రజియా సుల్తానా, ఎం.ప్రసన్న కుమారి, విద్యార్థులు పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-వేటపాలెం

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలని సబ్ పోస్ట్ మాస్టర్ షేక్ రేష్మ అన్నారు. తపాలా శాఖ ఆధ్వర్యంలో సారస్వత నికేతనంలో ఖాతాదారులకు తపాలా సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రేష్మ మాట్లాడుతూ ప్రతి ఇంటా కుమార్తె పేరుతో ఒక పొదుపు ఖాతా, అమ్మ పేరుతో ఒక చెట్టు అనే నినాదంతో ఈ కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భారత తపాలా పేమెంట్ విభాగ బ్యాంకి మేనేజర్ వంశీకృష్ణ, పోస్టల్ సిబ్బంది జగదీష్, బ్రహ్మయ్య, తపాలా ఏజెంట్లు సంఘ సభ్యులు ప్రతి శరత్ బాబు, చుండూరు మురళీకృష్ణ, మస్తాన్ రెడ్డి, లైబ్రరీ కార్యదర్శి శ్రీనివాసరావు, వల్లి, పద్మజ పాల్గొన్నారు.

ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల

ఓటర్ల జాబితాను విడుదల చేస్తున్న డిఆర్ఒ సిహెచ్ సత్తిబాబు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

సంక్షిప్త సవరణ ముసాయిదా ఓటర్ల జాబితాను జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు విడుదల చేశారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్లో ముసాయిదా ఓటర్ల జాబితాను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఆయన విడుదల చేశారు. ముసాయిదా ఓటర్ల జాబితా ప్రతులను గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. ముసాయిదా ఓటర్ల జాబితా కలెక్టరేట్, అసెంబ్లీ నియోజకవర్గం ఈఆర్వో కార్యాలయాలలో ఉంటుందని, ప్రజలు అక్కడకు వెళ్లి పరిశీలించుకోవచ్చన్నారు. జాబితాపై అభ్యంతరాలు ఉంటే ఫిర్యాదులు చేయవచ్చన్నారు. నమోదైన ఫిర్యాదులను పరిశీలించి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఓటు హక్కు లేని వారంతా ఆర్జీలు సమర్పించవచ్చని, ఓటు హక్కు లేని పక్షంలో వారంతా నవంబర్ 28వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం ఇంచార్జ్ పర్యవేక్షకులు షేక్ షఫీ, రాజకీయ పార్టీల నాయకులు రామకష్ణ, కోటేశ్వరరావు, మాల్యాద్రి, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

అర్జీలు పునరావృతం కాకుండా చర్యలు

కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలు పునరావతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సీసీఎల్ఏ జాయింట్ సెక్రెటరీ జయలక్ష్మి చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం రాజధాని నుంచి ఆమె వీక్షణ సమావేశం నిర్వహించారు. జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి హాజరయ్యారు. పీజీ ఆర్ఎస్లో నమోదయ్యే ప్రతి అర్జీని అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కార మార్గం చూపాలని జయలక్ష్మి అన్నారు. కార్యాలయాల చుట్టూ తిప్పించుకోవడం మంచి పద్ధతి కాదని ఆమె సూచించారు. శాసన సభ్యులకు కూడా పిజిఆర్ఎస్కు ప్రత్యేక లాగిన్లు ఏర్పాటు చేశామన్నారు. ప్రజలు తమ సమస్యలను శాసనసభ్యుల దష్టికి తీసుకువెళ్లి వినతిపత్రాలు అందజేస్తే వాటిని ఆన్లైన్లో నిక్షిప్తం చేయాలన్నారు. నమోదయ్యే ప్రతి అర్జీని నాణ్యతతో పరిష్కరించాలన్నారు. చుక్కల భూమి సమస్యలు పరిష్కరించాలన్నారు. నీటి తీరువా పన్ను వసూలుపై తహాశీల్దార్లు దష్టి సారించాలన్నారు. అసైన్డ్ భూముల సమస్యలు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ ఏడుకొండలరావు

కేన్సర్‌పై అవగాహన అవసరం

మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రతి ఒక్కరూ కేన్సర్‌పై అవగాహన కలిగి ప్రజలను అప్రమత్తం చెయ్యాలని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలరావు అన్నారు. మెడికల్ కళాశాలలో మంగళవారం ప్రీవెంటివ్ అంకాలజీ యూనిట్, ప్రభుత్వ వైద్య కళాశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సంయుక్తంగా డాక్టర్లు, ఎం.ఎల్.హెచ్.పి, ఆ రోగ్య కార్యకర్తలకు క్యాన్సర్, డయాబెటిస్, రక్తపోటు గురించి అవగాహన కల్పించారు. మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆహార నియమాలు సక్రమంగా పాటించకపోవటం, పొగతాగటం, వ్యాయామం చేయకపోవటం వల్ల కేన్సర్ వస్తుందని చెప్పారు. సూపరింటెండెంట్ దుర్గాదేవి మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు ఇవ్వటం వల్ల రొమ్ము కేన్సర్ రాకుండా ఉంటుందని చెప్పారు. నోటి క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ గురించి నిర్ధారణ పరీక్షల గురించి వివరించారు. అంకాలజీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ బి.తిరుమలరావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్, ఎన్.సి.డి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ భగీరథ్, ఆర్ ఎంఓ డాక్టర్ మాధవీలత, డాక్టర్ శ్రీనివాస రెడ్డి, డాక్టర్ ప్రియాంక, డాక్టర్ సంధ్యా రాణి, డాక్టర్ నరేంద్ర పాల్గొన్నారు.

నీటి సంఘాల

ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

- అధికారులు ఏర్పాట్లు చేయాలి
- కలెక్టర్ జె వెంకట మురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నీటి సంఘాల ఎన్నికలు నవంబర్ 20వ తేదీన నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. ఆర్డిఓలు, తహశీల్దార్లతో స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి మంగళవారం ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. నీటి సంఘాల ఎన్నికల షెడ్యూల్ ప్రభుత్వం ప్రకటించిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 92 నీటి సంఘాలు ఉండగా, వాటి పరిధిలో మరో 114 టీసీ (టెరిటోరియల్ కానిస్టెన్సీ) కాల్వలు ఉన్నాయన్నారు. వాటి పరిధిలోని రైతులందరికీ ఓటు హక్కు ఉందన్నారు. నీటి తీరువా చెల్లింపుదారులందరికీ ఓటు హక్కు ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. నవంబర్ ఆరో తేదీ నుంచి 10వ తేదీ లోగా ఓటు హక్కు దరఖాస్తులు నమోదు ప్రక్రియ జరుగుతుందన్నారు. తక్షణమే ఓటర్ల జాబితా పరిశీలన, అభ్యంతరాల స్వీకరణ ఉంటుందని, నవంబర్ 13వ తేదీన సాగునీటి సంఘాల ఎన్నికల కొరకు ఓటర్ల తుది జాబితా విడుదల చేస్తామన్నారు. నవంబర్ 20వ తేదీన ఎన్నికలు ఉంటాయని, సమర్థంగా నిర్వహించడానికి అధికారులు ప్రణాళిక రూపొందించుకోవాలని ఆయన తెలిపారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు వేగంగా చేపట్టాలి

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని శాసనమండలి గ్రాడ్యుయేట్ స్థానానికి ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఓటర్ల నమోదు వేగంగా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. నవంబర్ ఆరో తేదీ నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమవుతుందన్నారు. గత ఎన్నికల సమయంలో 18 వేలమంది గ్రాడ్యుయేట్ ఓటర్లు ఉండగా, వాటిని రద్దుచేసి కొత్తగా నమోదు చేసుకోవడానికి ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించిందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ప్రస్తుతం ఎనిమిది వేల దరఖాస్తులు వచ్చాయన్నారు. మిగిలిన ఓటర్లంతా తమ ఓటు హక్కు కొరకు దరఖాస్తులు చేసుకునేలా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. నవంబర్ 23వ తేదీన గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా విడుదలవుతుందన్నారు. డిసెంబర్ 9వ తేదీ లోగా అభ్యంతరాల స్వీకరణ జరుగుతుందన్నారు. సంక్షిప్త ఓటర్ల సవరణ జాబితాలో పేర్లు లేకపోతే నవంబర్ 28వ తేదీలోగా దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. నవంబర్ 9, 10 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు పోలింగ్ బూత్‌లలో జరుగుతాయన్నారు. నవంబర్ ఆరో తేదీతో దరఖాస్తుల స్వీకరణ గడువు ముగుస్తుందన్నారు. తదుపరి 2025 జనవరి 6వ తేదీన తుది ఓటర్ల జాబితా విడుదల చేస్తామన్నారు. ఇందుకోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలు సవ్యంగా చేపట్టాలన్నారు.

ఎస్టీలందరికీ ఆధార్ కార్డులు ఇవ్వాలి

ఎస్టీలందరికీ ఆధార్ కార్డులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ఆధార్ కార్డులు లేని ఎస్టీలు 3,299 మంది ఉన్నట్లు సర్వేలో గుర్తించామన్నారు. ఈనెల 25వ తేదీ నాటికి 89 మందికి కార్డులు ఇప్పించామని తెలిపారు. మిగిలిన వారికి తక్షణమే కార్డులు వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాపట్ల జిల్లాలోని ఇనామ్ ఎస్టేట్ భూముల సమస్యను పరిష్కరించాలని తెలిపారు. చీరాల, మార్టూరు, సంతమాగులూరు, పర్చూరు, బల్లికురవ మండలాలలోని ఇనామ్ భూముల సర్వే ప్రక్రియ త్వరగా ముగించాలని, రైతు వారి పట్టాలు ఇవ్వడానికి తహసిల్దార్లు చర్యలు తీసుకోవాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 167(బి) అవార్డుపై జేసీ విచారణ

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జాతీయ రహదారి 167(బి) నిర్మాణానికి సంబంధించి భూసేకరణ ప్రక్రియలో ధర నిర్ణయం కోసం సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ మంగళవారం అవార్డు విచారణ చేపట్టారు. ఈ రహదారి నిర్మాణం కోసం ఉమ్మడి ప్రకాశం జిల్లాకు ఆయన కాంపిటీటివ్ అథారిటీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో కందుకూరు నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. కందుకూరుతో పాటు వివిపాలెం మండలంలోని నేకునాంపురం, పోకూరు గ్రామాల్లో ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వెంట కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీపూజ, తహశీల్దార్లు, ఇతర అధికారులు ఉన్నారు.

గ్రామస్తులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

పెండింగ్ కేసుల విచారణ వేగవంతం

- నిఘా కోసం డ్రోన్‌లను వినియోగించాలి - ఎస్పీ తుషార్ డూడి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నేరాలు జరగడానికి అవకాశం ఉన్న నిర్మానుష్య ప్రాంతాలు, బహిరంగ ప్రదేశాలపై నిఘా ఉంచాలని, డ్రోన్‌లను వినియోగించుకొని ఆ ప్రదేశాలను నిశితంగా పరిశీలించాలని ఎస్పీ తుషార్‌డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా ఎస్పీ బాపట్ల, చీరాల, రేపల్లె డిఎస్పిలతో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. దర్యాప్తులో ఉన్న కేసులు, మహిళా సంబంధిత నేరాలు, దొంగతనం, దోపిడీ నేరాలు ఇతర పలు అంశాల గురించి సమీక్షించారు. జిల్లా ఎస్పీ దర్యాప్తులో ఉన్న కేసుల వివరాలు, వాటి దర్యాప్తు సాగుతున్న తీరు గురించి పోలీస్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో వున్న కేసుల విచారణ వేగవంతం నిర్వహించాలని ఆదేశించారు. మహిళ సంబంధిత కేసుల విచారణపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిన కేసులు చేదించడం కష్టతరంగా మారుతుందన్నారు. కేసుల దర్యాప్తులో నైపుణ్యతతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకోవడం వలన వేగవంతంగా చేదించవచ్చన్నారు. గస్తీ విధులను మరింత సమర్థవంతంగా నిర్వహింపజేస్తే దొంగతనం, దోపిడి లాంటి ప్రాపర్టీ నేరాలను అరికట్టవచ్చునన్నారు. ప్రత్యేకంగా క్రైమ్ పార్టీలను ఏర్పాటు చేసి దొంగతనం కేసులను త్వరితగతిన ఛేదించి బాధితులు పోగొట్టుకున్న సొమ్మును రికవరీ చేయాలన్నారు. సిసి కెమెరాల నిఘా ఉన్న ప్రదేశాలలో నేరస్తులు నేరాలు చేయడానికి భయపడతారని, తద్వారా నేరాలు తగ్గుతాయన్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఇటీవల అనేక కేసులను చేదించడం జరిగిందన్నారు. నేరాలను దర్యాప్తు చేయడంలో సిసి కెమెరాల పాత్ర చాలా కీలకంగా ఉంటుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన ప్రదేశాలు, కూడళ్ళలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. నేరాలు జరగడానికి అవకాశం ఉండే నిర్మానుష్యమైన ప్రదేశాలపై ప్రత్యేక దష్టి సారించాలన్నారు. ఆ ప్రదేశాలలో పోలీస్ నిఘా ఉంచాలన్నారు. డ్రోన్లను వినియోగించుకొని ఆ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు.

మాట్లాడుతున్న ఎస్పీ తుషార్ డూడి

దీపావళి సందర్భంగా ముందస్తు భద్రతా చర్యలు

దీపావళి పండుగ దగ్గరలో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా తగిన ముందస్తు భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకొని తాత్కాలికంగా ఏర్పాటు చేసుకొనే దీపావళి టపాసుల విక్రయ దుకాణాలను బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసుకొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గహాలకు, వైద్యశాలలకు నిర్దిష్ట దూరం ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. దీపావళి టపాసులు విక్రయించుకొనే వారు తప్పనిసరిగా అనుమతులు పొందాలన్నారు. నిబంధనలు పాటించకుండ దీపావళి టపాసుల విక్రయాలు జరిపే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, చీరాల డిఎస్పీ పి.జగదీష్ నాయక్, రేపల్లె డిఎస్పీ ఏ.శ్రీనివాసరావు పాల్గొన్నారు.